మొదటి పేజి తరువాయి

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలి

# బీజేపీకి రేవంత్ రెడ్డి డిమాండ్

నుంచే హామీ ఇచ్చి నెరవేర్చారని అన్నారు. ఏపీలో అధికారం కోల్పోయినా మాట తప్పలేదని అన్నారు. ఏపీ పెట్టుబడిదారులు అడ్డుపడినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినప్పటికీ ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని, కానీ ప్రజల ఆకాంక్షలను వారు నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే తమపై కొంతమంది విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని ఆ కుటుంబం దాడి చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ నెల నెలా వేతనం తీసుకుంటున్నారు కానీ సభకు మాత్రం రావడం లేదని, ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని ఆయనకు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల కోసం బీజేపీ జాతీయ అధ్యక్షుడిని తీసుకువచ్చిందని, కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేశాకే వారు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. రెండేళ్లు మీరేం చేశారని బీజేపీ ప్రశ్నిస్తోందని, కానీ పదేళ్లు వారేం చేశారో చెప్పడం లేదని చురక అంటించారు. మోదీ, అమిత్ షా ఎవరిని తీసుకొచ్చినా మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు బీజేపీ గెలవదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. అలాంటప్పుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు ఎందుకోసం వచ్చినట్లని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సీబీఐ విచారణ చేయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తే కేంద్రం స్పందించలేదని మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు. మెట్రో రైలు మంజూరు చేయలేదని, మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదని అన్నారు. కాళేశ్వరం బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్ షా కూడా అన్నారని గుర్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. వెయ్యి బస్సులకు ఆడబిడ్డలను యజమానులుగా చేశామని, రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో ఆడబిడ్డల చీరల్లో కూడా కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

## తిరుమల పవిత్రత దెబ్బతీసేలా వ్యవహరించారు

అనంతరం కూటమి నేతలు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు దేవుడంటే కూడా లెక్కచేయలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘోరమైన నేరశీ చేసి మహా పాపానికి ఒడికట్టి ఎదురుదాడి చేస్తున్నారన్న సీఎం, విషయాన్ని ఇంతటితో వదలమని స్పష్టం చేశారు. బ్రిటీష్ వాళ్లు సైతం వేంకటేశ్వరస్వామి జోలికి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు దేవుడితోనే పెట్టుకున్నారని మండిపడ్డారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఎందుకు నివేదికను తొక్కిపెట్టారని నిలదీశారు. దేవుడంటే లెక్కలేని తనమని అనుకోవాలా విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా అని ప్రశ్నించారు. దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉందని, అపవిత్రత జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారన్నారు. ఇది దేవుని కార్యక్రమంగా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. వెంకన్న స్వామి లడ్డూ మాదిరిగా తయారు చేయాలని చూస్తే ఎక్కడా సాధ్యం కాలేదని, అంతటి పవిత్రత ఉన్న తిరుమల లడ్డూ తినాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే తిరుమల మొదలుపెట్టినట్లు తెలిపారు. పొరపాటు జరుగుతోందని నమూనాలను పరీక్షలకు పంపినట్లు స్పష్టం చేశారు. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే తాను ప్రస్తావించినట్లు వెల్లడించారు. దేవుని పవిత్రత దెబ్బతీయడం మహాపాపం కాదా అని అన్నారు. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదన్న సీఎం, బ్రిటీష్ వాళ్లు కూడా వెంకన్నస్వామి జోలికి రాలేదని ఇంకా అభివృద్ధి చేశారని తెలిపారు. తప్పు చేసి దాని నుంచి ప్రజలను దృష్టి మరల్చేందుకు మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఒక నివేదిక పంపిందని, దోషులను అన్నివిధాలుగా శిక్షిస్తామన్నారు. ఏకసభ్య కమిషన్ వేసి అన్ని పరిశీలిస్తామని, అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తామని స్పష్టం చేశారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తప్పును ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. మహాపాపం చేసిన వ్యక్తులను శిక్షించాల్సిందేనని చంద్రబాబు వెల్లడించారు.

## బీజేపీని గెలిపిస్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం

తెలంగాణలోని గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి రూ.259 కోట్ల నిధులు తీసుకువచ్చామని బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కిషన్ రెడ్డి, తాను నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ నిధులు తెచ్చామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలతో సరిపెట్టదని, కిందిస్థాయి వరకు నిధులు చేరుతాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిధులు ఇంతటితో ఆగవని, దశలవారీగా వస్తూనే ఉంటాయని అన్నారు. అభివృద్ధి చేసే పార్టీలకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలి

ఏపీలో విమానాశ్రయాలు ఉన్నాయి కానీ తెలంగాణలో ఎందుకు లేవని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు అయిందని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, తెలంగాణ నుంచే డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. తెలంగాణను కాపాడుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న విషయం తెలిసిందే.

## హన్మకొండలో మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

జాతర అనంతరం మరికొన్నిరోజులు మేడారంను భక్తులు సందర్శిస్తారు. ఈ మహా జాతర హుండీలను హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. ఈరోజు మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి లెక్కింపును ప్రారంభించారు. మేడారం జాతరకు తరలి వచ్చిన భక్తులు అమ్మవార్లకు కానుకలు సమర్పించుకున్నారు. క్రితంసారి మేడారం జాతరకు రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది.

## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు..

## అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అయితే అంతకంటే ముందు బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సరిహద్దులో కంచె ఏర్పాటును అడ్డుకుంటోందని కేంద్రం, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. బీఎస్ఎఫ్‌తో సహా అన్ని కేంద్ర సంస్థలు, ఏజెన్సీలకు ఇప్పటికే భూమిని అందించామని తెలిపారు. దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మమతా బెనర్జీ అన్నారు. కంచె విషయంలో భూమి అనేది సమస్య కానే కాదని అన్నారు. ఎంత భూమి అవసరమైతే అంత కేటాయిస్తామని, కానీ బీఎస్ఎఫ్ అధికార పరిధిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కంచె విషయంలో కొన్ని వాస్తవాలనే బీజేపీ ప్రజల ముందు ఉంచుతోందని ఆరోపించారు. రాష్ట్రం ఇప్పటికే ఎంత భూమిని ఇచ్చిందనే వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో చొరబాట్లు ముప్పుగా పరిణమించాయని, కంచె కోసం భూమి కోరుతూ కేంద్రం పలుమార్లు లేఖలు రాసినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని ప్రతిపక్ష నేత సువెందు అధికారి ఆరోపించారు. అయితే చొరబాట్లపై సాక్ష్యాలను చూపించాలని మమతా బెనర్జీ సవాల్ చేశారు. కంచె కోసం ఇప్పటికే కేటాయించిన భూమిలో ముందుగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## బొగ్గు గనిలో పేలుడు...10 మంది మృత్యువాత

వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# చెన్నైలో బర్డ్ ఫ్లూ కలకలం

నగరాన్ని హై అలర్ట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రంగంలోకి దిగి, వ్యాధి నివారణ చర్యలను ముమ్మరం చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇటీవలి రోజుల్లో నగరంలోని అడయార్, గాంధీ నగర్, పల్లికరనై, వేలచ్చేరి, ఈస్ట్ కోస్ట్ రోడ్, ఓల్డ్ మహాబలిపురం రోడ్ వంటి పలు ప్రాంతాల్లో కాకులు పెద్ద సంఖ్యలో చనిపోయి కనిపించాయి. సమాచారం అందుకున్న కాంచీపురం యానిమల్ డిసీజ్ ఇన్వెస్టిగేషన్ బృందం గత నెలలో మరణించిన కాకుల నుంచి శాంపిల్లను సేకరించి భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ డిసీజ్ కంట్రోల్‌కు పంపింది. పరీక్షల అనంతరం కాకుల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని నివేదికలు స్పష్టం చేశాయి. ఈ వైరస్ ఇతర జంతువులకు, అరుదుగా మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉండటంతో కేంద్ర పశువైద్య పరిశోధన సంస్థ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. నిఘాను పెంచాలని, ప్రభావిత ప్రాంతాల్లో పక్షుల కదలికలపై ఆంక్షలు విధించాలని సూచించింది. పశుసంవర్ధక శాఖ కూడా ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. ఎక్కడైనా పక్షులు చనిపోయి కనిపిస్తే వెంటనే అధికారులకు

# క్షమాపణ అడగకుండా ఎదురుదాడి - భగవంతుడి ముందు మోకరిల్లే వరకు వదలం

మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టమని ఆయన హెచ్చరించారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై కూటమి నేతలు సమావేశమై చర్చించారు. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరమని అన్నారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఆయోధ్యకు కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారని ఆరోపించారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని హితవు పలికారు. అన్ని నివేదికలు ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయన్నారు.

భగవంతుడి ముందు మోకరిల్లే వరకు వదలం: పవన్‌కల్యాణ్

ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్టై చెప్పిందన్నారు. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నామని తెలిపారు. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నామన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నామని తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో పెద్ద




ఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఏ చర్య లేదని పవన్‌కల్యాణ్ విమర్శించారు.

వాళ్లకే వాళ్లు క్లీన్ చిట్ !: కల్తీ లడ్డూ వ్యవహారంలో సాక్షి పేపర్ రిపోర్ట్ ఆధారంగా తమకు తామే వైఎస్సార్సీపీ క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ధ్వజమెత్తారు. అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం వైఎస్సార్సీపీ పెంచే కుట్రలను రాజీలేకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోందని తెలిపారు. సింథటిక్ నెయ్యితో రూ. 250 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడటంతోపాటు హైందవుల మనోభావాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రజల విశ్వాసం కాపాడేందుకు కలిసి కట్టుగా పోరాడతామని మాధవ్ స్పష్టంచేశారు. తెలిసినా కల్తీ కొనసాగించారు: తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. 2022లో వైసీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నివేదిక లడ్డూలో కల్తీ జరుగుతోందని నిర్ధారించినా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివేదికను తొక్కి పెట్టి కల్తీని 2024 వరకూ కొనసాగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరీక్ష చేయించిన ఎన్డీడీబీ ల్యాబ్ లడ్డూ కల్తీపై ఎలాంటి నివేదిక ఇచ్చిందో ఆ తరహా నివేదికే సీఎఫ్టీఆర్ఐ సంస్థ 2022లోనే వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిందని గుర్తు చేశారు. నెయ్యి అని పిలవబడే రసాయన పదార్థం తయారు చేశారు తప్ప నెయ్యే లేదన్నది నివేదికల్లో తేలిందని వెల్లడించారు. 2019లో నెయ్యి కొనుగోలు టెండర్లలో ఉన్న నిబంధనలను వైసీపీ ప్రభుత్వం సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని మంత్రి వివరించారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసే విధానానికి ఊతమిచ్చేలా నిబంధనలు మార్చేశారన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి టెండర్లలో పాల్గొనే సంస్థలతో ఆర్థిక లావాదేవీల చర్చలు జరిపారని అన్నారు. కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడిఉన్న వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ నాణ్యతపై గత ప్రభుత్వ హయాంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆర్గానిక్ నెయ్యి వల్ల లడ్డూ అలానే ఉంటుందని మభ్యపెట్టారని దుయ్యబట్టారు.

# రోజుకో ఊరిలో - రాత్రివేళలో వేటాడుతున్న పెద్దపులి

మొదటి పేజి తరువాయి

అమరావతి : తూర్పుగోదావరి జిల్లాలో మాటు వేసిన పెద్దపులి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. రోజుకో ఊరిలో సంచరిస్తూ రాత్రివేళల్లో వేటాడుతూ, ఉదయం పూట సేద తీరుతోంది. గ్రామాల్లోని పశువులపై పెద్దపులి పంజా విసురుతోంది. పుణ్యక్షేత్రం గ్రామంలోని పామాయిల్ తోటలో ఆవును చంపిన పెద్దపులి, జి.ఎర్రంపాలెంలోని 3 ఆవులను మింగేసి మరో మూగజీవిని తీవ్రంగా గాయపరిచింది. పులిని పట్టుకునేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినా చిక్కడం లేదు. హడలెత్తిస్తున్న పెద్దపులిని మత్తుమందు ఇచ్చి బంధించేందుకు అధికారులు యత్నిస్తున్నారు. థర్మల్ డ్రోన్స్ ద్వారా పులిజాడ: ఎర్రంపాలెంలో కలెక్టర్, ఎస్పీ, అటవీశాఖ అధికారుల పర్యటించారు. థర్మల్ డ్రోన్స్ ద్వారా పులిజాడ గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ కీర్తి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పులి కదలికలపై విశ్లేషణ జరుగుతుందని ఆమె అన్నారు. పులి మళ్లీ ఇదే ప్రాంతానికి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని ఆమె పేర్కొన్నారు. రాత్రిపూట ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ, పోలీసులకు సమాచారం ఇవ్వాలని పులిని పట్టకోవడానికి ప్రజల సహకారమే అత్యంత కీలకమని కలెక్టర్ కీర్తి అన్నారు. రోజుకో ఊరిలో - రాత్రివేళలో వేటాడుతున్న పెద్దపులి - భయాందోళనలో జనం పుణే నుంచి రెస్క్యూ బృందం: అంతేకాకుండా పెద్దపులిని పట్టుకునేందుకు పూర్తి సాంకేతికతను వినియోగిస్తున్నామని రాజమహేంద్రవరం సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి తెలిపారు. ప్రజలు పెద్దపులి ప్రశాంతతకు భంగం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. రాజానగరం మండలం జి.ఎర్రంపాలెంలో పెద్దపులి ఆవు దూడలను చంపేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. పులికి మత్తు ఇచ్చి సురక్షితంగా పట్టుకునేందుకు జాతీయ పులుల సంరక్షణ అథారిటీ నుంచి అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. పూణే నుంచి రెస్క్యూ చారిటబుల్ ట్రస్ట్ సంబంధించిన ఐదుగురు సభ్యుల బృందం జీరంపాలెం చేరుకుంది. అటవీ అధికారులతో కలిసి బృందం సభ్యులు ఘటన స్థలిని పరిశీలించారు. 'గత మూడు, నాలుగు రోజుల నుంచి పెద్దపులి రాజమహేంద్రవరం చుట్టు పక్కల వివిధ ప్రాంతాల్లో తిరుగుతుంది. దాని వయసు సుమారు 3 సంవత్సరాలు ఉంటుంది. ఆ పెద్దపులి ఇప్పటివరకు మనుషుల మీద ఎలాంటి దాడికి పాల్పడలేదు. కానీ రాత్రి వేళల్లో పశువులను చంపుతుంది. సంబంధిత శాఖల అనుమతులతో పులిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టాం. సాంకేతికత ఆధారంగా దాని ఉనికి తెలుసుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వీలైనంత త్వరగా పులిని పట్టుకుని జాగ్రత్తగా సంరక్షణా కేంద్రానికి తరలిస్తాం. దాని కోసం గ్రామస్థులంతా సహకరించాలి

# భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు పెద్ద దేశాలు ఆసక్తి'

మొదటి పేజి తరువాయి

'గతంలో భారత్‌తో ఒప్పందానికి దేశాలు ముందుకొచ్చేవి కాదు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. అభివృద్ధి చెందిన దేశాలు వృద్ధి చెందుతున్న దేశాలతోనే ఒప్పందం చేసుకుంటాయి. సీఎంగా ఉన్నప్పుడు వైబ్రంట్ గుజరాత్ ద్వారా సంస్కరణలు చేపట్టాను. తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మంత్రంతో దూసుకెళ్తున్నాం. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించాం. కాంగ్రెస్ పాలనలో భారత్‌ను సర్వ నాశనం చేశారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై భారత్ దూసుకెళ్తోంది. భారత్ ఎంఎస్ఎంఈలు ప్రపంచ దేశాల విశ్వాసం చూరగొంటున్నాయి. ప్రపంచ దేశాలతో పోటీపడేందుకు భారత్ పూర్తి సిద్ధంగా ఉంది. నమ్మకమైన మిత్రదేశంగా భారత్‌ను ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. ఆర్థికంగా వృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్ వృద్ధిరేటు ఎక్కువ. అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత భారత్ బలం మరింత పెరిగింది. అమెరికాతో ఒప్పందంతో మన యువతకు అధిక ప్రయోజనం. మన యువతను ప్రపంచ దేశాలన్నీ స్వాగతిస్తున్నాయి."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

బంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ మండిపాటు

అటు బంగాల్ ప్రభుత్వంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మండిపడ్డారు. అక్రమార్కులను రక్షించేందుకు బంగాల్ కోర్టును ఆశ్రయిస్తోందని దుయ్యబట్టారు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను పంపిస్తున్నాయని, బంగాల్‌లో మాత్రం అక్రమ వలసదారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, లెఫ్ట్ పార్టీలు ఎవరికి మద్దతిస్తున్నాయి? యూపీఏ పాలనలో సగం మంది ప్రజలకు బ్యాంకులు తెలియదు. మేం వచ్చాక పేదవర్గాలకూ బ్యాంకు ఖాతాలు ఇచ్చాం. బ్యాంకింగ్ వ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా యువత స్వయం ఉపాధి పొందుతున్నారు. ముద్ర యోజన ద్వారా రూ.30 లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10 కోట్ల మంది స్వయంసహాయ సంఘాల మహిళలు లబ్ధి పొందారు. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వరంగ సంస్థలకు అండగా నిలిచాం. ఎల్ఐసీ, ఎస్‌బీఐ, హెచ్ఏఎల్‌కు మద్దతుగా నిలబడ్డాం." అని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో భారత పరపతి పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదని, వికసిత్ భారత్ లక్ష్యంగా భారత్ సాగుతోందన్నారు. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని, భారత్‌లో మాత్రం యువత జనాభా అధికంగా ఉందని చెప్పారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదని మోదీ అన్నారు. "రైతుల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. దేశ ప్రగతి సాధనలో వెనక్కి చూడబోం. ముందుకే మా అడుగులు. వచ్చే పాతికేళ్ల సమయం దేశానికి చాలా కీలకం. మన యువతలో సంకల్పం, సామర్థ్యం ఉన్నాయి. యువత ఆశలు, ఆకాంక్షలు తీర్చేందుకు అనేక చర్యలు చేపట్టాం. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా బలం పుంజుకుంటుంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతున్నాం. భారత్ ప్రతి రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తోంది. ఇటీవల మనదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. దేశం సరైన మార్గంలో, వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఎన్డీఏ హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది."

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

రాజ్యసభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు

మరోవైపు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తుండగా విపక్ష సభ్యుల నినాదాలు చేశారు. దేశంలో నియంతృత్వం నడవదని, విపక్ష నేతను మాట్లాడనివ్వాలంటూ విపక్ష సభ్యుల నినాదాలు చేశారు. ఇలా విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ప్రధాని మోదీ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ క్రమంలోనే ఖర్గే తన వయసు రీత్యా కూర్చుని నిరసన తెలిపితే బాగుంటుందని మోదీ అభిప్రాయపడ్డారు.

# ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి ఆమోదం

మొదటి పేజి తరువాయి

మోదీ మాట్లాడకుండానే సభ వాయిదా పడింది. లోక్‌సభలో బుధవారం ఉదయం 11గంటలకు సభ సమావేశం కాగానే స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టగా విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంసహా వివిధ అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ మధ్యాహ్నం 12గంటల వరకు సభను వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. విపక్ష సభ్యుల నినాదాల మధ్యనే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఓ ప్రకటన చేశారు. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా పడింది. ఆ తర్వాత తిరిగి సమావేశం కాగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. దీంతో ప్యానల్ స్పీకర్ టి.కృష్ణప్రసాద్ సాయంత్రం 5 గంటల వరకు వాయిదావేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమైనా విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించటంతో ప్యానల్ స్పీకర్ సభను రేపటికి వాయిదావేశారు. ఫలితంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధాని నరేంద్రమోదీ సమాధానం చెప్పలేకపోయారు.



మహిళా ఎంపీలే అస్త్రంగా?

లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్లు సమాచారం. వారు బ్యానర్లతో మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు. ప్రసంగించేందుకు మోదీ అందుబాటులోనే ఉన్నప్పటికీ, ఈ కుట్ర గురించి సమాచారం రావడంతో స్పీకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే సభను వాయిదా వేయాలని నిర్ణయించారు" అని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. నిన్న అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని సీటు దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే.

### 2004 తర్వాత ఇదే తొలిసారి

సాధారణంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని సమాధానం ఇస్తారు. కానీ ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానాన్ని ఆమోదించారు. ఇలా జరగడం 2004 తర్వాత ఇదే తొలిసారి. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా విపక్షాల ఆందోళన వల్ల మాట్లాడలేకపోయారు. అప్పుడు విపక్షంలో ఉన్న బీజేపీ అడ్డుకోగా, మన్మోహన్ సింగ్ ప్రసంగించకుండానే ఓటింగ్‌ను కోరారు. ఇప్పుడు రాజ్యాంగ నిపుణుడు పి.డి.టి. ఆచారి కూడా దీనిని "అనూహ్య పరిణామం"గా అభివర్ణించారు.

### సభలో నిరసనలు

గురువారం సభ ప్రారంభం నుంచే గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లారు. ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న పోస్టర్లను ప్రదర్శించారు. వాటిపై 'నరేంద్ర-సరండర్' అనే నినాదాలు రాసి ఉన్నాయి. ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో అంశాన్ని లేవనెత్తారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకం గురించి రాహుల్ ప్రస్తావించారు. లద్దాఖ్ సరిహద్దు ఘర్షణల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ స్పీకర్ అనుమతించకపోవడంతో ఆందోళన తీవ్రమైంది.

# మూడు ప్రదేశాలు

జీవితం గురించి తెలుసుకోవడానికి మనం రకరకాల మార్గాలు వెతుక్కుంటాం. పెద్దల మాటలు వింటాం. పుస్తకాలు చదువుతాం. కొందరు అవేవీ పట్టించుకోకుండా జీవితం జీవిస్తేనే అర్థమవుతుంది అనీ అనుకుంటారు. ఎవరి పద్ధతి వారిదైనప్పటికీ జీవితం అంటే ఏంటో పూర్తిగా తెలియాలంటే ఈ మూడు ప్రదేశాలకు వెళ్లి చూడాలి... అంటూ సోషల్ మీడియాలో చిన్న సందేశం ఒకటి తిరుగుతోంది. ఆస్పత్రి, జైలు, శ్మశానాలే ఆ ప్రదేశాలని చెప్పే ఆ సందేశంలో నిజముందా? ఉంటే ఎందుకలా..? ఆ మూడూ ఏం చెబుతాయి అంటే... అనారోగ్యానికి పేదా గొప్పా తేడా ఉండదు. డబ్బున్నవాళ్లు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోవచ్చు. పేదవాళ్లు ప్రభుత్వ ఆస్పత్రులనే ఆశ్రయించాల్సి రావొచ్చు. కానీ అనారోగ్యం తాలూకు బాధ ఇద్దరికీ ఒకటే. దానినుంచి బయటపడాలన్న కోరిక ఒకరికి ఎక్కువ ఒకరికి తక్కువ ఉండదు.. ఆస్పత్రిలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని చూసినప్పుడు మన ఆస్తి, అంతస్తు, హోదా, జాతి, కులం, మతం, ప్రాంతం... ఇవేవీ అక్కడ పనిచేయవని ఆరోగ్యం ముందు అన్నీ బలాదూర్ అనీ అర్థమవుతుంది. జైలు బతుకుల గురించి సాధారణంగా ఎవరూ ఆలోచించరు. ఆఖరికి క్రూర నేరాలు చేసే వ్యక్తులు కూడా తాము పట్టుబడకుండా తప్పించుకోగలం అనుకుంటారే




తప్ప దొరికిపోతే జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందన్న ఆలోచన ఉండదు. ఉంటే ఎవరూ నేరాలే చేయరు. క్షణికావేశంలో చేసినా, కుట్రపన్ని పథకం ప్రకారం చేసినా నేరం నేరమే. ఒకసారి జైలుకు వెళ్లివచ్చిన వారి జీవితం అంతకుముందులా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండదు. సమాజం వారికి విలువ ఇవ్వదు. డబ్బుకో హోదాకో భయపడి ఎదురుగా ఏమీ అనకపోయినా వెనకాల వెక్కిరించక మానదు. వారు కూడా బయటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలోపల అవమానంతో కుంగిపోతూనే ఉంటారు. జైలుకెళ్లాలంటే హత్యలూ దోపిడీలే చేయక్కరలేదు. ఇవాళా రేపూ ఆర్థిక నేరాలతో కటకటాల పాలవుతున్నవారూ ఎక్కువే. అత్యాశకు పోయి అవినీతికి పాల్పడి ఆ తరవాత జైలు ఊచలు లెక్కబెట్టుకునేవారికి కొదవలేని సమాజం మనది. ఒకసారి ఆ కారాగారానికి వెళ్లి చూస్తే... ఆస్పత్రిలాగే అక్కడా అందరూ సమానంగా శిక్ష అనుభవిస్తూ కనిపిస్తారు. పేరూ హోదా అన్నీ పోయి ఒక సంఖ్యగా మిగులుతారు. ఇక, 'శ్మశానవాటి'లో మహాకవి జాషువా అన్నట్లు, రుద్రభూమికీ ఎటువంటి భేదభావం ఉండదు. ధనవంతుడైనా, పేదవాడైనా అందరూ చివరికి ఒకే నేలలో కలిసిపోతారు. మిగిలేది చేసిన మంచీ చెడూ మాత్రమే. గాలీ నీరూ భూమీ అగ్నీ... అన్నీ ప్రాణులన్నింటినీ సమానంగా చూస్తున్నాయి. మనుషులెందుకు తమ తోటి వారిని సమానంగా చూడరు? అనారోగ్యంలో, కష్టాల్లో, ఆఖరికి చనిపోయినప్పుడు కూడా అక్కరకు రాని విషయాలను పట్టుకుని మనిషి జీవితకాలమంతా తాపత్రయపడుతుంటాడు. ఆ సత్యం తెలుసుకోవాలంటే ఈ మూడు ప్రాంతాలనూ ఒకసారి చూసిరాక తప్పదు!

## మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!



ఈ ఏడాది వెండి అద్భుతమైన రాబడిని ఇచ్చి, పెట్టుబడిదారులను ఆకర్షించింది. వెండిలో పెట్టుబడి పెట్టేవారు దాని గత పనితీరును, భవిష్యత్ అవకాశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. డిజిటల్ వెండి, సిల్వర్ ETFల ద్వారా ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకోండి. బంగారం, వెండి మన సంప్రదాయంలోనూ, పెట్టుబడికి మంచి మార్గాలుగానూ ఉన్నాయి.

**మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!**

మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయాలు తెలుసుకోవాలి. ఈ సంవత్సరం వెండి తన పెట్టుబడిదారులకు చాలా మంచి, ఆకర్షణీయమైన రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. మన దేశంలో ప్రజలు బంగారం, వెండి రెండింటినీ కొనడం శుభప్రదంగా భావిస్తారు, ప్రతి పండుగ లేదా పెళ్లి సమయంలో బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. అలాగే డబ్బును పెట్టుబడి పెట్టడానికి బంగారం, వెండిని మంచి మార్గంగా భావిస్తారు.ముఖ్యంగా వెండి గురించి మాట్లాడుకుంటే.. ఈ సంవత్సరం వెండి పెట్టుబడిదారులకు చాలా మంచి రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెడుతున్నారు. గత 9 నెలల్లో వెండి ఎలా అయితే అద్భుతమైన రాబడి ఇచ్చిందో.. అదే కంటిన్యూ అవుతుందా లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం.2011లో వెండి ధర కిలోకు రూ.50,000 ఉండేది. ఈ ధర రెట్టింపు కావడానికి దాదాపు 14 సంవత్సరాలు పట్టింది, అంటే మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్షకు చేరుకుంది. అలాంటి పరిస్థితిలో వెండి ధర మొదటిసారి రెట్టింపు కావడానికి 14 సంవత్సరాలు పట్టింది. మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్ష ఉండేది. డిసెంబర్ 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.2 లక్షలు పెరిగింది, అంటే వెండి ధర దాదాపు 9 నెలల్లో రెట్టింపు అయింది. మీరు 9 నెలల క్రితం వెండిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, మీ డబ్బు ఈరోజు రూ.2 లక్షలు అయ్యేది.మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు డిజిటల్ వెండి, వెండి %జుఖీ%ల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. సిల్వర్ %జుఖీ% అనేది స్వచ్ఛమైన వెండిలో అంటే 99.9 శాతం స్వచ్ఛత లేదా వెండి సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన మ్యూచువల్ ఫండ్. అటువంటి పరిస్థితిలో, మీరు ఇక్కడ వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో డిజిటల్ వెండిలో, మీరు డిజిటల్‌గా వెండిని కొనుగోలు చేసి, మీ అవసరాలకు అనుగుణంగా అమ్మవచ్చు. మీరు ఫిన్‌టెక్ యాప్‌ని ఉపయోగించి డిజిటల్ వెండిని సులభంగా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు

## రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!



వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు..

**రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!**

వ్యవసాయం, పశుపోషణలో నిమగ్నమైన రైతులు సాధారణంగా పాల ఉత్పత్తిని తమ ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తారు. అయితే పాల ఉత్పత్తి వాతావరణం, జంతువు ఆరోగ్యం, దాని వయస్సుపై ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు, పాల ఉత్పత్తి తగ్గుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. దీనివల్ల రైతులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటారు. కానీ తరచుగా పనికిరానిదిగా పరిగణించే ఆవు పేడ రైతులకు లక్షలాది ఆదాయాన్ని ఆర్జిస్తుందని మీకు తెలుసా? ఈ వ్యాపారం గురించి తెలుసుకుందాం.జంతు శాస్త్రవేత్త డాక్టర్ రాంపాల్ మాట్లాడుతూ, ఆవు పేడ లభ్యత ఏడాది పొడవునా దాదాపు ఒకే విధంగా ఉంటుందని అన్నారు. ఆవు పేడను పొలాలకు నేరుగా వేయడం వల్ల నేలకు హాని కలుగుతుంది. అయితే మార్కెట్లో సేంద్రియ ఎరువుల ధర నిరంతరం పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో రైతులు ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేయడం ద్వారా రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. దానిని వారి స్వంత వ్యవసాయానికి ఉపయోగించడం, మార్కెట్లో అమ్మడం

**వ్యాపార ఆలోచనను అర్థం చేసుకోండి:**

వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు నుండి ఐదుగురు కార్మికులను నియమించడం ద్వారా మొత్తం వ్యవస్థను సులభంగా నిర్వహించవచ్చు. అలాగే ఒక కార్మికుడికి 10,000 రూపాయల చొప్పున నలుగురికి 40,000 రూపాయలు శ్రమకు ఖర్చు చేయవచ్చు. 100 ఆవుల నుండి ఉత్పత్తి చేయబడిన వర్మీకంపోస్ట్ వార్షికంగా సుమారు 3 లక్షల రూపాయల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఈ వ్యాపార ఆలోచన గురించి నేర్చుకుంటున్న డాక్టర్ వికాస్ కుమార్, ఎవరైనా రైతుల సమూహాన్ని ఏర్పాటు చేస్తే లేదా మోడల్ కింద పనిచేస్తే, నెలకు 250,000 నుండి 300,000 రూపాయల వరకు సంపాదించడం సాధ్యమవుతుందని వివరిస్తున్నారు. వర్మీకంపోస్ట్‌కు డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది, మార్కెట్ సరఫరా దానిని తీర్చలేకపోతుంది. సేంద్రీయ వ్యవసాయం పెరుగుతున్న కొద్దీ, భవిష్యత్తులో దీనికి డిమాండ్ పెరుగుతుంది.

## పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోండి.. కిట్ కేవలం రూ.35,000కే.. రేంజ్ ఎంతో తెలుసా?



పాత హీరో స్ప్లెండర్ బైక్ యజమానులకు శుభవార్త! కిట్ కేవలం రూ.35,000కే మీ బైక్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోవచ్చు. గోగో ఏ1 సంస్థ ఆర్టీవో ఆమోదిత కన్వర్షన్ కిట్‌ను రూపొందించింది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. పెట్రోల్ ఖర్చుల నుండి ఉపశమనం పొందడానికి ఇది ఆర్థికంగా, పర్యావరణపరంగా మంచి ఎంపిక. భారతదేశంలో దశాబ్దాలుగా అనేక కుటుంబాలకు హీరో స్ప్లెండర్ బైక్ నమ్మకమైన వాహనంగా ఉంది. ఇప్పుడు ఆర్టీవో ఇచ్చిన కొత్త అనుమతితో, పాత స్ప్లెండర్ బైకులను ఎలక్ట్రిక్‌గా మార్చుకునే అవకాశం వచ్చింది. గోగో ఏ1 అనే సంస్థ స్ప్లెండర్ మోడల్స్ కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఆర్టీవో ఆమోదిత కిట్ సహాయంతో మీ పెట్రోల్ బైక్‌ను కిట్ ధర కేవలం రూ.35,000కే పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకోవచ్చు. అయితే మీ పాత బైక్ లో ఈ కిట్ ను అమర్చిన తర్వాత బైక్ ధర ఇంకా ఎక్కువగా ఉంటుందని గుర్తించుకోండి. ఈ ధర కేవలం కిట్ ధర మాత్రమే. ఈ కిట్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఇది రోజువారీ ప్రయాణాలకు, ఎక్కువ దూరాలకు కూడా అనుకూలంగా ఉంటుంది కొత్త ఎలక్ట్రిక్ బైక్ కొనడానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో మీ పాత బైక్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఈ మార్పిడి పెట్రోల్ ఖర్చులను తగ్గించడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుంది. గోగో ఏ1 దేశవ్యాప్తంగా 50కి పైగా ఫ్రాంచైజీలను ఏర్పాటు చేసి ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్ వంటి సేవలను అందిస్తోంది. అయితే భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ద్విచక్ర వాహనాల్లో హీరో స్ప్లెండర్, స్ప్లెండర్ ప్లస్ బైకులు అగ్రస్థానంలో నిలుస్తాయి. దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలకు ఇవి నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి, వాటి మన్నిక, మైలేజ్ కారణంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయి. అయితే పెరుగుతున్న పెట్రోల్ ధరలు, ఈ పాత బైక్ యజమానులకు ఒక శుభవార్త అందింది.

## డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..

డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..కొత్త సంవత్సరం కొద్ది రోజుల్లో వచ్చేస్తోంది. దీంతో ఈ సంవత్సరంలో ఆర్థికంగా పూర్తి చేయాల్సిన పెండింగ్ పనులు చాలానే ఉన్నాయి. అందులో ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ ఒకటి. డిసెంబర్ 31లోపు మీరు దాఖలు చేయకపోతే భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు..

**డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..**

డిసెంబర్ 31 వచ్చేస్తోంది. ఇంకో వారం రోజుల్లో ఈ ఏడాది ముగియనుంది. ఏడాది ముగిసేలోపు మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కొన్నింటికి గడువు ముగుస్తోంది. ఈ లోపు మీరు ఆ పనులు చేయకపోతే చాలా నష్టపోవాల్సి ఉంటుంది. మీకు రావాల్సిన డబ్బులను మీరు చేతులారా పోగొట్టుకున్నవారు అవుతారు. ఈ ఏడాది ముగియడానికి ఇంకా 8 రోజులు మాత్రమే మిగిలి ఉంది. మీరు ఉద్యోగులు లేదా వ్యాపారులు అయితే ఈ ఒక్క పని తప్పనిసరిగా చేయాల్సిందే. లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన డబ్బులు ఎప్పటికీ రావు. అదేంటంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్.

**డిసెంబర్ 31తో గడువు ముగింపు**

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడానికి డిసెంబర్ 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఆలస్య రుసుం చెల్లించి మీరు ఆ గడువులోగా ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ తర్వాత మీరు ఫైల్ చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి వాపసు పొందలేరు. మీకు రావాల్సిన డబ్బులు ప్రభుత్వానికే వెళ్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్స్ ఇంకా ఫైల్ చేయకపోతే వెంటనే ఆ పని చేయండి. దీని వల్ల మీరు కట్టిన ట్యాక్స్ మనీ తిరిగి పొందుతారు. లేకపోతే మీకు నష్టమే.

**సెప్టెంబర్‌తో ముగిసిన గడువు**

ఎలాంటి ఛార్జీలు లేకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్(%ఐ=%) దాఖలు చేయడానికి సెప్టెంబర్ 16 వరకు కేంద్ర ప్రభుత్వం గడువు



ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు లేట్ ఛార్జీలు చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకోవచ్చు. ఈ గడువు తర్వాత మీరు ఇక ట్యాక్స్ అమౌంట్‌ను క్లెయిమ్ చేసుకోరు. రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు రూ.వెయ్యి ఆలస్య రుసుం చెల్లించి దాఖలు చేయాలి. ఇక అంతకంటే ఎక్కువ ఇన్‌కమ్ ఉన్నవారు రూ.5 వేలు లేట్ ఫీజు చెల్లించాలి.

**వీటిని రెడీ చేసుకోండి**

ఐటీఆర్ దాఖలు చేయడానికి ముందుగా ఫారం 16, 26%AS ఫారంలను సిద్ధం చేసుకోవాలి. ఇక బ్యాంక్ స్టేట్మెంట్స్, ఎల్ఐసీ, పీపీఎఫ్ లాంటి పెట్టుబడి ఆధారాలు, ఇంటి రెంట్, లోన్ రసీదులు, బ్యాంక్ వడ్డీ సర్టిఫికేట్స్ వంటివి రెడీగా ఉంచుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్ incometax.govివెళ్లి ఈఫైలింగ్‌పై క్లి చేసి పాన్ వివరాలు ఇవ్వాలి. మీ ఆదాయానికి తగ్గట్లు అప్లికేషన్ ఫారంను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. రిటర్న్స్ దాఖలు చేసి 30 రోజుల్లోపే ఆధార్ ఓటీపీ, నెట్ బ్యాంకింగ్, డీ అకౌంట్ల వాటిని వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి చేస్తేనే మీరు రిటర్న్స్ పొందగలిగే అవకాశం ఉంటుంది.

## షాకింగ్ న్యూస్.. ఒకేసారి రూ.2 వేలకుపైగా పెరిగిన బంగారం ధర.. ఇక కొనడం కష్టమే







బంగారం, వెండి ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. తులం బంగారం లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. ఇక వెండి ధర రికార్డు స్థాయిలో పెరుగుతోంది. సోమవారం నుంచి బంగారం ధరలకు బ్రేకులు పడటం లేదు. భారీ స్థాయిలో పెరుగుతూ షాక్ ఇస్తున్నాయి.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

హైదరాబాద్‌లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రూ.1,38,550గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,36,150గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2400 పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000గా వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,24,800గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2200 పెరిగింది.విజయవాడలో 24 క్యారెట్ల తులం బంగారం రూ.1,38,550గా ఉంది. సోమవారం రూ.1,36,150 వద్ద ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.2,400 పెరిగింది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000 వద్ద కొనసాగుతోంది. ఇక విశాఖపట్నంలో కూడా ఈ ధరలే కొనసాగుతున్నాయి.

## డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు..




2025వ సంవత్సరం ముగుస్తుండటంతో అందరీ నోట ఒకేమాట. కొత్త ఏడాదిని ఎలా సెలబ్రేట్ చేసుకోవాలి? అనే మాటలే వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వాలు విధించిన డెడ్ లైన్ ప్రకారం మీరు కొన్ని పనులు చేయకపోతే కొత్త ఏడాదిలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అదేంటో ఇప్పుడు చూద్దాం.

**డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు.. ఒకసారి చెక్ చేస్కోండి**

ఇండియాలో ఏ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలన్నా పాన్ కార్డు అనేది అవసరం. ఇది లేకుండా మనం ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయలేము. అంతేకాకుండా అలాంటి సేవలు కూడా పొందలేము. దేశంలో ఆర్థిక వ్యవహారాలకు పాన్ కార్డు అనేది తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి జీతం అందుకునే వరకు ఇలా పాన్ కార్డు అనేది ప్రతీదానికి ఉపయోగపడుతుంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ పాన్ కార్డు అవసరమే. ఆర్థిక విషయాలకే కూడా ఇది ప్రభుత్వ పథకాలు, ఇతర సేవలు పొందేందుకు ఓ గుర్తింపు పత్రంగా కూడా ఉపయోగపడుతుంది.పాన్ కార్డులను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందుకోసం డిసెంబర్ 31 వరకు డెడ్ లైన్ విధించింది. ఆలోపు ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసుకోనివారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇందుకు కేంద్రం అనేకసార్లు గడువు పొడిగించింది. ఈ సారి డెడ్ లైన్ పొడిగించే అవకాశం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. అప్పటికీ చేసుకోవారిపై కఠిన చర్యలకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్స్ రెడీ అవుతోంది. పాన్ కార్డును రద్దు చేయడం లేదా ఇనాక్టివ్ చేయడం లాంటివి చేయనుందని తెలుస్తోంది.

**బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు**

ఒకవేళ మీరు ఆధార్‌తో లింక్ చేయకపోతే పాన్ కార్డు రద్దవుతుంది. దీని వల్ల మీరు బ్యాంకింగ్ సేవలు ఉపయోగించుకోలేరు. కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలన్నా మీకు కుదరదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, డీ మ్యాట్ అకౌంట్, లోన్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందలేరు,. అలాగే మీరు ఏదైనా కంపెనీలో ఉద్యోగం చేస్తుంటే జీతం పొందటంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. ఇదే కాకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయలేరు. ఒకవేళ ముందే మీరు ఐటీఆర్ దాఖలు చేసి ఉన్నా.. ఇప్పుడు ఆ డబ్బులు పొందలేరు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లు చేయలేరు. ఇక స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టలేరు. అలాగే విదేశీ పర్యటన సమయంలో హోటళ్లు, రెస్టారెంట్లలో బిల్లు చెల్లింపులు చేయలేరు. మీ పాన్ కార్డు రద్దయితే ఒకరకంగా మీరు ఆర్థికంగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించలేరు.

## బంగారం ధర రూ.3 లక్షల మార్కును దాటుతుందా? అమెరికన్ ఆర్థికవేత్త షాకింగ్ కామెంట్స్!

అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్..అమెరికన్ ఆర్థికవేత్త, అనుభవజ్ఞుడైన మార్కెట్ వ్యూహకర్త ఎడ్ యార్దేని బంగారం ధరల గురించి పెద్ద ప్రకటన చేశారు. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధరలు గణనీయంగా పెరుగుతాయని యార్దేని అంచనా వేశారు. సీఎన్‌బీసీ టీవీ నివేదిక ప్రకారం.. 2029 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు 10,000కి చేరుకోవచ్చని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని అన్నారు. అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్ 22న బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే 23న భారీగా పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనా. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. డాలర్ బలహీనపడటం కూడా బంగారం ధరలు పెరగడానికి ఒక కారణమని భావిస్తారు. 2025లో బంగారం ధరలు 67 శాతం పెరిగాయి.

**బంగారం రూ.3 లక్షలకు చేరుతుందా?**

అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు %వి%4410. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 10,000కి చేరుకుంటే, బంగారం ధర 127 శాతం పెరగవచ్చు. అంటే బంగారం ధర రెండున్నర రెట్లు పెరగవచ్చు. భారత మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, %వీజఇ%లో బంగారం రేటు రూ. 135890. 2029 నాటికి ఇది 127 శాతం పెరిగితే, రేటు రూ. 3.08 లక్షలు అవుతుంది. యార్దేని ప్రకారం.. బంగారంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే బంగారం ధరలు పెరిగినప్పుడల్లా బంగారం



పెట్టుబడిదారులకు ఆశించిన దానికంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. యార్దేనికి స్టాక్ మార్కెట్‌కు కూడా సానుకూల అంచనా ఉంది. ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ 7700కి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు.

**ఈరోజు బంగారం ధరలు:**

బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం వెండిపై ఏకంగా రూ. 4000 పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,23,000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం ధర రూ.2400 పెరిగి తులం ధర రూ.1,38,550 వద్దకు చేరుకుంది.

## 'మీర్జాపూర్' రిలీజ్ డేట్ ఫిక్స్

## 'మున్నాభాయ్' ఎప్పుడు వస్తున్నాడో తెలుసా

థియేటర్లలో రానున్న మీర్జాపూర్- రిలీజ్ డేట్ విడుదల చేసిన చిత్ర బృందం - ఈ సారి సినిమాగా ప్రేక్షకుల ముందుకు!




పాపులర్ క్రైమ్ వెబ్ సిరీస్ 'మీర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. గతంలో ఈ కథ వెబ్ సిరీస్ రూపంలో ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. కేవలం హిందీలోనే కాకుండా డబ్ అయిన ఇతర భాషల నుంచి కూడా మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. తాజాగా ఈ సినిమా గురించి వచ్చిన అప్డేట్ ప్రేక్షకులలో భారీ హైప్‌ను పెంచేసింది. ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్ 4న విడుదల చేస్తున్నట్లు అఫిషియల్ గా పోస్టర్‌ను విడుదల చేశారు. అయితే అభిమానులను ఎంతగానో మెప్పించిన పాత్ర మున్నాభాయ్ సిరీస్ లో చనిపోతాడు. అయితే ఈ సినిమాలో ఆ పాత్ర ఉంటుందా లేదా అనే అనుమానాలు భారీగా వ్యక్తమవుతున్నాయి. మరీ ఆ పాత్ర ఈ మూవీలో ఉంటుందా ? అంటే!

సినిమాకు ప్రీక్వెల్

వెబ్ సిరీస్ రెండో సీజన్‌లో చనిపోయిన మున్నా భయ్యా (దివ్యేందు శర్మ) పాత్రను ఈ సినిమాలో మళ్లీ తీసుకువస్తున్నారు. అతని ఎనర్జీ డైలాగ్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా సిరీస్‌కు ప్రీక్వెల్ (ఞతీవనబవశ్రీ) గా తెరకెక్కిస్తున్నారని సమాచారం. అంటే, మీర్జాపూర్ సామ్రాజ్యం ఎలా మొదలైంది, కలీన్ భయ్యా ఎలా ఎదిగాడు అనే అంశాలను చూపిస్తారని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్

ఈ వెబ్ సిరీస్ మొదట హిందీలో విడుదల చేశారు. కొన్ని రోజుల గ్యాప్ తర్వాత పాన్‌ఇండియా భాషలలో స్ట్రీమింగ్ అయ్యింది. దీంతో కొద్ది రోజుల్లోనే సోషల్ మీడియా అంతటా మీమ్స్ ద్వారా మరింత ఫేమస్ అయ్యింది. ఇప్పటివరకు ఓటీటీలో చూసిన మీర్జాపూర్ లోని యాక్షన్, రౌద్రం, వెండితెరపై మరింత భారీగా ఉంటుందని ఫ్యాన్స్ అంచనాలు పెంచుకున్నారు.

మూడు సీజన్లుగా

మీర్జాపూర్'కు సంబంధించిన వెబ్ సిరీస్ ఇప్పటికే మూడు సీజన్లు విడుదల చేసింది. సీజన్ 1 (2018) : మీర్జాపూర్ అనే నగరంలో త్రిపాఠీ కుటుంబం (కలీన్ భయ్యా నాయకత్వంలో), పండిట్ సోదరుల (గుడ్డు, బబ్లూ) మధ్య జరిగిన అధికారం కోసం పోరాటాన్ని చూపించారు. ఆ తర్వాత 2020లో సీజన్ 2, 2024లో సీజన్ 3 వచ్చాయి. ఈ సిరీస్‌కు సంబంధించి నాలుగో సీజన్ రూపొందించే సన్నాహాలు కూడా జరుగుతున్నాయి. అయితే దీన్ని వచ్చే ఏడాది విడుచేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. సినిమా కథ ఇదే!అయితే ఈ కథకు ముందు ఏం జరిగి ఉంటుందో దానిపై సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళం ఇతర ప్రధాన భాషల్లో విడుదలయ్యే అవకాశం ఉంది. థియేట్రికల్ రిలీజ్ అయిన 8 వారాల తర్వాత అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తుంది. సినిమా కాస్ట్ అండ్ క్రూసిరీస్ మొదటి సీజన్ , రెండో సీజన్ తారాగణంతో పాటు ఈ సినిమాలో కొత్తగా కొంత మంది కనిపించనున్నారు. జితేంద్ర కుమార్, సోనల్ చౌహాన్ రవి కిషన్‌తో సహా కొత్త నటీనటులు కూడా చేరారు. ఎక్సెల్ ఎంటర్టైన్మెంట్ నిర్మించిన ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, శ్వేతా త్రిపాఠి, రసిక దుగల్ దివ్యేందులు మళ్లీ సందడి చేయనున్నారు. ముగిసిన షూటింగ్ ఇది ఇలా ఉండగా ఈ సినిమా షూటింగ్ ఫిబ్రవరి 01నే ముగిసింది. ఈ మేరకు దీనికి సంబంధించిన ఫొటోలను చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అందులో క్లాప్ బోర్డ్ పై లాస్ట్ డే ఆఫ్ షూట్ అని రాసి ఉంది. ఇక పోస్ట్ ప్రొడక్షన్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

## 'చెన్నై వాలా' ప్రశ్నతో మృణాల్ రియాక్షన్ వైరల్- ఆ నవ్వుకు అర్థం అదేనా



### కొత్త సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న మృణాల్ - సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న హీరోయిన్ రియాక్షన్ - మళ్లీ తెరపైకొచ్చిన ధనుశ్- మృణాల్ డేటింగ్ రూమర్స్- వీడియో వైరల్!

గత కొంతకాలం నుంచి ధనుశ్- మృణాల్ ఠాకూర్ డేటింగ్‌లో ఉన్నారన్న రూమర్స్ సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అయ్యాయి. అంతేకాక వాళ్లిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. కానీ అవి నిజం కాదని ఇటీవల మృణాల్ స్పందించారు. ఇక ఆ విషయాన్ని మర్చిపోవచ్చు అనుకునే లోపే తాజాగా ఓ వీడియో వైరల్‌గా మారింది. అందులో మృణాల్ రియక్షన్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దీంతో మరోసారి ఆ పుకార్లు తెరపైకి వచ్చాయి. మృణాల్ ఠాకూర్ తాజాగా తన అప్ కమింగ్ మూవీ 'దో దీవానే షహర్ మే' (ఱశీ ఱవవఋఅవ ూవష్ట్రవతీ వీవఱఅ) సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరో సిద్ధాంత్ తో కలిసి ఓ మీడియా సమావేశంలో పాల్గొంది. ఈ క్రమంలోనే మీడియా ఇంటరాక్షన్ లో మృణాల్ రియాక్షన్ వైరల్ అయ్యింది.

ఒక్క రియాక్షన్ తో మళ్లీ స్టార్ట్

ఆ మీడియా ఇంటరాక్ట్ లో 'చెన్నై వాలా' అంటూ సిద్ధాంత్‌ను అడిగిన ప్రశ్నకు సిద్ధాంత్ కన్ఫ్యూజన్ తో మృణాల్ వైపు తిరుగుతాడు. దాంతో మృణాల్ 'ఆ ప్రశ్న నీకే' అని సిద్ధాంత్ తో అంటుంది. ఆ తర్వాత సిద్ధాంత్ వైపు చూస్తూ మృణాల్ ఒక స్మైల్ ఇస్తూ బ్లష్ అవుతుంది. ఇక ఆ ఒక్క క్లూ చాలు అన్నట్టు ఫ్యాన్స్ మ్యాటర్ ను అర్థంచేసుకున్నారు. ఆ రియాక్షన్ చూసి చాలా మంది ధనుశ్ తో డేటింగ్ రూమర్స్ నిజమేనని నమ్ముతున్నారు. ఎందుకంటే హీరో ధనుశ్ ది చెన్నై కావడంతో ఈ రూమర్స్ కు మరింత బలం చేకూరింది.

డేటింగ్ ను ఖండించినప్పటికీ

అయితే మృణాల్ ఇటీవల తన డేటింగ్ పై వస్తున్న రూమర్స్ ను ఇప్పటికే కొట్టిపడేసింది. తనకు ధనుశ్ మంచి స్నేహితుడని ఆ ప్రచారాన్ని ఖండించింది. అంతేకాక టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో కూడా ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తాలు రాగా, అవి నిజం కాదని తెలిపింది. అలాగే ఇలాంటి రూమర్స్ వినడానికి ఫన్ గా ఉంటాయని, ఎవరో ఈ వార్తలను సృష్టిస్తుంటారని, వాటిని చూసి తాను నవ్వుకుంటానని తెలిపింది. అయితే అవి నిజం కాదని స్పందించినప్పటికీ తాజాగా జరిగిన సంఘటనతో మరోసారి రూమర్స్ స్టార్ట్ అయ్యాయి. మరి అవి ఎంతవరకు నిజమనేది చూడాలి. మరోవైపు ఓ ఇంటర్వ్యూలో తమ మాజీ బాయ్ ఫ్రెండ్‌తో బ్రేకప్ రీజన్ తెలిపింది. తాను సినిమాలు చేస్తుండడం వల్లే రిలేషన్ బ్రేక్ అయ్యిందని ఇటీవల పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో చెప్పింది.

ఈ వార్తలు ఎలా మొదలైయ్యాయంటే

ధనుశ్ - ఆనంద్ ఎల్ రాయ్ కాంబినోషన్ లో తెరకెక్కిన సినిమా తేరే ఇష్క్ మే. ఈ సినిమాకు సంబంధించిన ఓ పార్టీలో మృణాల్ కనిపించారు. ఆ తర్వాత సన్ ఆఫ్ సర్ధార్ 2 సినిమా ఫంక్షన్ లో ధనుశ్ మృణాల్ చేయి పట్టుకొని కనిపించారు. అలాగే అప్పట్లో ధనుశ్ కుటుంబ సభ్యులను సోషల్ మీడియాలో మృణాల్ ఫాలో అయ్యింది. ఇలా వీరిద్దరు డేటింగ్ లో ఉన్నట్టు వార్తలు షురూ అయ్యాయి అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ ఇక ఇద్దరి వర్క్ లైఫ్ విషయానికొస్తే ప్రస్తుతం ధనుశ్ విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో 'కారా' సినిమాలో హీరోగా నటిస్తున్నారు. అలాగే మృణాల్ తెలుగులో డివి శేష్ లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న 'డకాయిట్ , ఓ ప్రేమ కథ' సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా 'గూఢచారి'కి సీక్వెల్. డైరెక్టర్ షానిల్ డియోల్ ఈ సినిమాను స్పై యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిస్తున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. సినిమాలో పలు యాక్షన్ ఎపిసోడ్స్ ను పోలాండ్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఇటలీ వంటి దేశాల్లో తీశారు. బాలీవుడ్ స్టార్ యాక్టర్ ఇమ్రాన్ హష్మి ఇందులో కీలక పాత్రలో కనిపించనున్నారు. సీనియర్ నటులు అనురాగ్ కశ్యప్, ప్రకాశ్‌రాజ్ కూడా ఆయా పాత్రల్లో మెరవనున్నారు. ఇక ఈ సినిమా ఈ ఏడాది మార్చి 19న రిలీజ్ కానుంది.

## బాబాయ్, అబ్బాయ్‌ల డేట్స్ ఖరారు - మరి బాస్ సినిమా ఎప్పుడు




### ఉస్తాద్ భగత్ సింగ్‌కు లైన్ క్లియర్ - చెర్రీ సినిమా ఏప్రిల్‌లో - వరుస నెలల్లో రానున్న పవన్, చరణ్- ఇప్పుడు అందరి చూపు చిరంజీవి సినిమాపైనే!

ఈ ఏడాది మెగా ఫ్యామిలీ నుంచి భారీ సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ సినిమా విడుదలపై స్పష్టత వచ్చేసింది. మార్చి 26న ఉస్తాద్, ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానున్నాయి. దీంతో మెగా అభిమానుల అందరి చూపు చిరంజీవి 'విశ్వంభర' చిత్రంపైకి మళ్లింది. ఒకవేళ చిరు సినిమా కూడా మే నెలలో విడుదల అయితే ఫ్యాన్స్ పండగ చేసుకోవడం ఖాయం.

వీరి తేదీలు ఖరారు

పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాల నిర్మాతలు కొద్ది రోజుల నుంచి నెలకొన్న బాక్సాఫీస్ ఉత్కంఠకు తెరదించారు. ఒకదాని తర్వాత ఒకటిగా విడుదల తేదీలను అధికారికంగా ప్రకటించారు. దీంతో మెగా అభిమానులు ఈ పెద్ద అప్‌డేట్‌లతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గబ్బర్ సింగ్ తర్వాత హరీష్ శంకర్ - పవన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'పెద్ది' వాయిదా పడడంతో ఖాళీ అయిన మార్చి 26వ తేదీ స్లాట్‌ను దక్కించుకుంది. ఈ క్రేజీ కాంబినేషన్ కారణంగా సినిమాపై భారీ బజ్ నెలకొంది. దీంతో సినిమాపై మరింత హైప్ పెరిగింది.

రూమర్స్‌కు చెక్

ఇదిలా ఉండగా మార్చిలో అనుకున్న 'పెద్ది' సినిమా పోస్ట్ పోన్ అయ్యింది. ఈ సినిమాను ఏప్రిల్ 30న గ్రాండ్ గా విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో చెర్రీ ఫ్యాన్స్ కు కొంత నిరాశ ఎదురైయినా, మార్చిలో పవన్ చిత్రం విడుదల అవుతున్నందుకు జోష్‌లో ఉన్నారు. నిర్మాణ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నందున 'పెద్ది' మరింత వాయిదా పడవచ్చని ప్రచారం జరిగింది. ఆ ప్రచారాన్నే నిజం చేస్తూ దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమా పోస్ట్ పోన్‌ను అధికారికంగా కన్ఫార్మ్ చేసేశారు. ఈ గ్రామీణ నేపథ్యంలో సాగే చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఓపెనింగ్స్ కూడా అద్భుతంగా ఉండే అవకాశం ఉంది.

సోషల్ మీడియాలో పోల్స్

ప్రేక్షకులలో ఉన్న భారీ హైప్ కారణంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' 'పెద్ది' రెండూ బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ తో వేసవి సీజన్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. తాజాగా సోషల్ మీడియాలో ఈ రెండు చిత్రాల్లో బాక్సాఫీస్ దగ్గర ఏది అత్యధిక ఓపెనింగ్స్ రాబడుతుంది? అంటూ పోల్స్ నిర్వహిస్తున్నారు. చిత్రానికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాకముందే దీనిపై ఈ రేంజ్ లో చర్చ జరగడం మెగా ఫ్యాన్స్ ఈ సినిమాల కోసం ఎంతలా ఎదురు చూస్తున్నారనే విషయం అర్థమవుతుంది.

మరి విశ్వభర సంగతేంటి

పెద్ది, ఉస్తాద్ రిలీజ్ లు కన్ఫార్మ్ అవ్వడంతో ఇప్పుడు అందరి దృష్టి మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర'పై ఉంది. ఎప్పుడో ప్రారంభమైన ఈ సినిమా చాలా కాలంగా ఆలస్యమవుతూ వస్తోంది. వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా ఈ చిత్రం ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడుతూ వస్తుంది. ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్ దాదాపు రెండేళ్లుగా నిర్మాణంలో ఉంది. కానీ, విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేదు. వేసవి సీజన్‌లో విడుదల అయ్యే ఛాన్స్ ఉందని గతంలో పుకార్లు వచ్చాయి.

ఈ ఏడాది మే లో సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారని వార్తలు వచ్చాయి. ఒకవేళ మే నెలలో ఈ సినిమా వస్తే మెగా ఫ్యాన్స్ కు ఈ వేసవి ఒక పండగే. ఎందుకంటే వరుసగా మూడు నెలల్లో ముగ్గురు మెగా హీరోల సినిమాలు థియేటర్లలో చూసే ఛాన్స్ ఉంటుంది. అయితే, చిత్ర బృందం దీని గురించి ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఈ చిత్రం అప్డేట్స్ అభిమానులు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నారు.

## తమ్ముడి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో

## బన్నీ స్టైలిష్ లుక్స్ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న ఫొటోలు

అల్లు శిరీశ్ పెళ్లి పనులు షురూ - ఫారిన్‌లో ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్- మెరిసిన బన్నీ- స్నేహా రెడ్డి- ఫొటోలు వైరల్



స్టైల్‌కు బ్రాండ్ గా చెప్పుకునే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన ఫ్యాషన్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. తాజాగా దుబాయ్‌లో జరిగిన అల్లు శిరీశ్ ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో పాల్గొన్న బన్నీ, తన లేటెస్ట్ లుక్‌తో అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### బన్నీ లుక్స్ అదుర్స్

అల్లు శిరీశ్ తన కాబోయే భార్య నయనిక రెడ్డితో కలిసి ప్రీ వెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. దుబాయ్‌లో సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య 'క్లాసీ ప్రీ వెడ్డింగ్ పార్టీ' నిర్వహించారు. సముద్ర తీరంలో జరిగిన ఈ వేడుకల్లో ఆనంద క్షణాలు, నవ్వులు, షాంపైన్ సెలబ్రేషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. లేత గోధుమ రంగు సూట్‌కు బోల్డ్ నలుపు, బంగారు ప్రింటెడ్ షర్ట్ ధరించారు. మరోవైపు, స్నేహ రెడ్డి సింపుల్ అండ్ ఎలిగెంట్ వెస్ట్రన్ అవుట్ ఫిట్‌లో మెరిశారు. శిరీశ్ ప్రీ వెడ్డింగ్ లో ఈ జంట స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. బన్నీ ఫ్యాన్స్ ఈ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

### అన్న పెళ్లి రోజే తమ్ముడి వివాహం!

అల్లు శిరీశ్ కూడా తన ఫ్యాషన్ సెన్స్‌తో ఆకట్టుకున్నారు. సూట్, ప్రింటెడ్ షర్ట్‌లోనూ స్టైలిష్‌గా కనిపించారు. నయనిక రెడ్డితో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫొటోలకు మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక అల్లు శిరీశ్ - నయనిక రెడ్డి ఈ ఏడాది వివాహం మార్చి 6న జరగనుంది. అయితే అల్లు ఫ్యామిలీకి ఈ రోజుతో ఓ స్పెషల్ అనుబంధం ఉంది. అదేంటంటే? బన్నీ- స్నేహ వివాహ తేదీ కూడా ఇదే కావడం విశేషం. అలా అన్న అర్జున్ పెళ్లి జరిగిన రోజే తమ్ముడు శిరీశ్ కూడా వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు.

### వేడుకలో రెండు కుటుంబాలు

గతేడాది నవంబర్ లో ఈ ఇద్దరి ఎంగేజ్మెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి, అల్లు కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. "నేను, నయనిక కలిసి జీవితాన్ని పంచుకోనున్నాం" అని అల్లు శిరీశ్ 2025 అక్టోబర్ 1న సోషల్ మీడియాలో ప్రకటించారు. ఈ ఎంగేజ్మెంట్ కు సంబంధించిన ఫొటోలను శిరీశ్ ఇప్పటికే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా, శిరీశ్ 'గౌరవం' సినిమాతో తెరంగేట్రం చేశారు. ఆ తర్వాత ఆయన 'కొత్త జంట', 'శ్రీరస్తు శుభమస్తు', 'ఏబీసీడీ', 'ఊర్వశివో, రాక్షసివో', 'బడ్డీ' సినిమాలతో అలరించారు. బన్నీ లైనప్ 2024లో పుష్ప- 2తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అల్లు అర్జున్ ఇప్పుడు కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో వర్క్ చేస్తున్నారు. భారీ ప్రాజెక్ట్ గా రానున్న ఆ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇందులో అల్లు అర్జున్ పాత్ర యానిమేటెడ్ వెర్షన్ లో డిఫరెంట్ పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్ షూటింగ్ 2026 సెప్టెంబర్ వరకు సాగనుంది. థియేట్రికల్ రిలీజ్ మాత్రం 2027 సెకెండ్ హాఫ్ లో ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాల బజ్. ఈ సినిమా తర్వాత బన్నీ, లోకేశ్ కనగరాజ్ తో ఓ సినిమా చేస్తున్నారు. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ కూడా ఇటీవల వచ్చేసింది.

## న్యాయవాది స్వప్న హత్య దుండగులకు

# వెంటనే కఠిన శిక్షలు విధించాలి..



నాగర్‌కర్నూల్, **ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** చేవెళ్ల న్యాయవాద సోదరి స్వప్నను హత్య చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినాతి కఠినంగా శిక్షించాలని నాగర్‌కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు భారీగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రవికాంత్ రావు మాట్లాడుతూ ప్రజల తరఫున న్యాయపోరాటం చేస్తున్న న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారాయని అన్నారు. గతంలోనూ న్యాయవాదులపై దాడులు చేసి హత్యలకు పాల్పడిన కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించుకొని చట్టాలను లెక్కచేయకుండా సమాజంలో తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలకు కఠిన శిక్షలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.స్వప్న హత్యకు కారణమైన వారందరినీ శిక్షించే వరకు న్యాయవాదులు సమష్టిగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పించేలా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించి, మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అడ్వకేట్లపై దాడులకు పాల్పడే వారి తరఫున దేశవ్యాప్తంగా న్యాయవాదులు వాదనలు చేపట్టకుండా ఐక్యంగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని మాజీ ఏమ్మెల్యే రాంరెడ్డి భౌతికాయనికి

# నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు...



మంథని/**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి భౌతికాయనికి మంత్రి శ్రీధర్ బాబు నివాళులర్పించారు.అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతు మంథని నియోజక వర్గ ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరనిలోటని, ఆయనే ఎమ్మెల్యేగా పేద ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. రాంరెడ్డి గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహాన్ని బుధవారం రాత్రి మంథని లోని వారి స్వగృహానికి తీసుకువచ్చారు. అక్కడ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పలువురు రామిరెడ్డికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం మంథని నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా ముత్తారం మండలం ఖమ్మంపల్లిలోని వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు సూరాయపల్లి, కాకర్లపల్లి, ఇప్పలపల్లి మీదుగా సీతంపేట శివారులోని వ్యవసాయ క్షేత్రంలో భారీ ఎత్తున పాల్గొన్న అభిమానుల మధ్య రామిరెడ్డి భౌతిక దేహాన్ని తరలించి కుమారులు అంత్యక్రియలు పూర్తి చేశారు. మంథని నియోజక వర్గం నుంచే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి రామిరెడ్డి తో అనుబంధం ఉన్న అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రామ్ రెడ్డి తో ఉన్న అనుబంధాన్ని వారు నెమరు వేసుకున్నారు.

## మంథని మున్సిపల్ ఎన్నికల నియమావళిపై

# అభ్యర్థులకు అవగాహన సమావేశం..



మంథనిరూరల్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని అసిస్టెంట్ ఎన్నికల అధికారి యన్ మనోహర్ ఆధ్వర్యములో మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై అవగాహన సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారి & మున్సిపల్ కమిషనర్ యన్. మనోహర్ ఆధ్వర్యములో జి.అంజన్ కుమార్ మాస్టర్ ట్రైనర్, యం.శివ ప్రసాద్ అసిస్టెంట్ ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్, ఎన్నికల బ్యాలెట్, ఎన్నికల ఖర్చులు ఇతరత్ర సలహాలు, సూచనలు ఇచ్చారు.

## డివిజన్ అభివృద్ధికి యువ నాయకుడికి అవకాశం ఇవ్వండి....

### 9వ డివిజన్ కార్పొరేటర్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సాయికుమార్ (చింటూ)





గోదావరిఖని//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** తెలంగాణ ఉద్యమ కాలంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న కొలుగూరి సాయికుమార్ (చింటూ) ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఉద్యమానంతరం విద్యార్థి సంఘం నాయకుడిగా బాధ్యతలు చేపట్టి, అనేక మంది విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించి పరిష్కారానికి కృషి చేసిన ఘనత తనకే దక్కిందని గుర్తు చేశారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తనపై ఉంచిన నమ్మకంతో 9వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా బీఫామ్ అందజేశారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ, డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై నిత్యం పోరాటం చేసి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.యువ నాయకుడిగా తనకు అవకాశం కల్పిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. గతంలో ఎన్నికై గెలిచిన కొందరు నాయకులు ప్రజల కోసం కాకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేశారని విమర్శించారు.ఒక్క అవకాశం ఇస్తే డివిజన్ ప్రజల ఇంట్లో కుటుంబ సభ్యుడిగా మారి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతరం నాయకులను ప్రోత్సహించి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ అభ్యర్థిగా తనకు పూర్తి స్థాయి మద్దతు ఇచ్చి గెలిపించాలని డివిజన్ ప్రజలను సాయికుమార్ (చింటూ) కోరారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమం..



పెద్దపల్లిటౌన్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాలికలు, యువత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రధాన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి కుంచాల సునీత గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశం అందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ గారు కార్యక్రమంలో పాల్గొని క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి కుంచాల సునీత గారు మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులపై చిన్న వయస్సు నుంచే అవగాహన అవసరమని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూచించిన నివారణ చర్యలను విద్యార్థులు కేవలం తెలుసుకోవడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టాలని, తమ కుటుంబ సభ్యులు, పరిసరాలకు కూడా తెలియజేయాలని సూచించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కళాశాలలో సానిటరీ నాప్కిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. బాలికలు, మహిళలు ప్రతి నెల స్వయంగా బ్రెస్ట్ స్క్రీనింగ్ చేసుకోవాలని, ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన జీవనశైలిలో శారీరక వ్యాయామం, యోగ సాధన కీలకమని పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలైన పొగాకు ఉత్పత్తులు, మద్యం సేవించడం పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఆధునిక జీవనశైలిలో సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితంగా ఉంచుకోవాలని, అవసరమైన టీకాలు తీసుకోవడం ద్వారా అనేక రకాల క్యాన్సర్‌లను నివారించవచ్చని తెలిపారు. హెపటైటిస్‌బి, హెచ్‌పీవీ టీకాల ప్రాధాన్యతను వివరించారు. ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రిలో మొదటిసారి కీమోథెరపీ చేయించుకున్న రోగులకు తదుపరి చికిత్సలు అందించేందుకు రామగుండంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 10 పడకలతో ప్రత్యేక క్యాన్సర్ కేర్ వార్డును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీని ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు.డా. ఆర్. రాజమౌళి ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ నివారణ, గుర్తింపు, చికిత్స కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముందస్తు పరీక్షలు, స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు.వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ మాట్లాడుతూ అకస్మాత్తుగా బరువు తగ్గడం, తగ్గని దగ్గు, కంతులు పెరగడం, పరిమాణం పెరుగుతున్న గడ్డలు, దగ్గినప్పుడు లేదా విసర్జన సమయంలో రక్తస్రావం వంటి లక్షణాలు క్యాన్సర్‌కు సంకేతాలు కావచ్చని హెచ్చరించారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. కె. రాజమౌళి, వైద్య అధికారులు డా. లక్ష్మీ భవానీ, డా. సంయుక్త, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎన్. శ్రీనివాస్, ఎం. బాలకృష్ణ, కె. సంకీర్తన, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి భాగ్యలక్ష్మి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ఎన్‌సీడీ కోఆర్డినేటర్లు మధుసూదన్, టి. రాజేష్, కె. రమేష్, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. క్యాన్సర్ నివారణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# పరాయి పార్టీల మద్దతుతో అభివృద్ధి సాధ్యమా..

### నిజాయితీ వర్సెస్ అవకాశవాదం...

### ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీ వైపు చూపు....

### సొంత పార్టీని ఓడించే రాజకీయాలు..

### రామగుండం డివిజన్ ప్రజల్లో అసంతృప్తి..





గోదావరిఖని//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఓ డివిజన్ ప్రస్తుతం రాజకీయ విశ్లేషణలకు కేంద్ర బిందువుగా మారింది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలు ప్రజల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, పదవుల ఆశలు లేకుండా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నేత పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని పాత్ర ఈ చర్చలో ప్రధానంగా నిలుస్తోంది.రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాటి నుంచీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చి పెట్టింది. అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్న సమయంలోనూ రామగుండం కార్పొరేషన్‌లో డివిజన్ నుంచి గెలుపొందడం, ప్రజల్లో ఆయనపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారం లేని సమయంలోనూ ప్రజల సమస్యలపై పోరాటం చేయడం, అభివృద్ధి కోసం నిరంతరం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం ఆయన రాజకీయ శైలిగా మారింది. గెలిచిన తర్వాత డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు కాకపోయినా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పోరాటం చేయడం ఆయనకు ప్రజల్లో మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది. చిన్నపిల్లను చంకలో పెట్టుకొని ప్రభుత్వంపై పోరాటం చేసిన ఘటన ఇప్పటికీ డివిజన్ ప్రజల్లో చర్చకు వస్తోంది. ఇది కేవలం రాజకీయ పోరాటం కాకుండా, ప్రజల పట్ల ఉన్న బాధ్యతను ప్రతిబింబిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. సొంత పార్టీకి చెందిన ఒక నాయకుడు, తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఇతర పార్టీ గుర్తుతో ఎన్నికల బరిలో నిలబెట్టడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్న బలంగా వినిపిస్తోంది. పార్టీ సభ్యత్వం కొనసాగిస్తూనే, ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి పరోక్ష మద్దతు ఇవ్వడం రాజకీయ నైతికతకు విరుద్ధమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ రోజు సొంత పార్టీ అభ్యర్థిని ఓడించేందుకు ఇతర పార్టీలతో చేతులు కలిపిన వ్యక్తి, రేపు గెలిస్తే డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా కృషి చేస్తాడా అనే సందేహం డివిజన్ ప్రజల్లో నెలకొంటుంది.రాజకీయాల్లో వ్యక్తి గత స్వార్థాలు పెరిగితే అభివృద్ధి వెనుకబడుతుందన్న భయం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకే ఇంట్లో రెండు పార్టీలు, రెండు గుర్తులతో ఎన్నికల్లో పాల్గొనడం ప్రజలకు గందరగోళాన్ని కలిగిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.నిజంగా పోటీ చేయాలనే ఉద్దేశం ఉంటే, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం రాజకీయంగా మరింత పారదర్శకంగా ఉంటుందన్న వాదన వినిపిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కన పెట్టి, అవకాశవాద రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో డివిజన్ ప్రజలు అభివృద్ధినే ప్రధానంగా కోరుకుంటున్నారని స్పష్టమవుతోంది. మొదటి నుంచి పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడిన వారికి అవకాశం ఇస్తేనే డివిజన్ అభివృద్ధి సాధ్యమవుతుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. రాజకీయ విశ్వాసం, నైతికత, ప్రజల పట్ల బాధ్యత ఇవే రాబోయే రోజుల్లో డివిజన్ భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయనే విశ్లేషణ కొనసాగుతోంది.

**పరాయి పార్టీల వైపు చూసే వ్యక్తితో అభివృద్ధి సాధ్యం కాదు...**

ఒకవైపు ఒక పార్టీలో ఉంటూ మరోవైపు తమ కుటుంబ సభ్యులను మరో పార్టీ వైపు నిలబెడుతూ అసలు ఏ పార్టీలో ఉన్నామో కూడా తెలియని అయోమయ పరిస్థితులకు గురి చేస్తున్న నాయకులతో డివిజన్ ఎటువంటి అభివృద్ధి చెందని ఇటువంటి నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గెలిచాక పరాయి పార్టీల వైపు చూసే నాయకులకు అభివృద్ధి ఏం తెలుసు అనే వాదనలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. కనీస అవగాహన అధికారులతో మాట్లాడే పరిజ్ఞానం విజ్ఞానం లేని నాయకులు డివిజన్ సమస్యల పరిష్కారం ఏ విధంగా చేస్తారు.. బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేస్తారా.. ఇదేనా డివిజన్ అభివృద్ధి అంటే... గతంలో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఇప్పుడు అభివృద్ధి చేస్తామని ముందుకు వస్తే ఏ విధంగా నమ్మాల్సిన పరిస్థితి ఉంటుందనేది ఒక్కసారి ఆలోచించుకోవాలనేది రాజకీయ విశ్లేషకుల భావన.. నిజంగా నిజాయితీ ఉంటే సొంత పార్టీకి పార్టీ సభ్యత్వానికి ఉన్నపలంగా రాజీనామా చేసి ఇండిపెండెంట్ గా పోటీచేసి నేను గెలిస్తే డివిజన్ లో ఎటువంటి అభివృద్ధి చేస్తాను.. ఏమి అభివృద్ధి చేస్తాను..... ఇలా అభివృద్ధి చేస్తాను అనే విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తారు. ఎటువంటి ప్రణాళిక అభివృద్ధి మీద అవగాహన లేని కొంతమంది నాయకులు గెలిచే అవకాశాలు లేకనో, లేక వారి మీద విమర్శలు చేసి లబ్ధి పొందాలని ఉద్దేశంతోనో ఇతర నాయకుల మీద విమర్శలు చేస్తూ ఉంటారు. అలాంటి నాయకులు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తారని నమ్మకం కానీ బాధ్యత కానీ ఉండదని పలువురు మేధావులు విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అలాంటి నాయకులకు బుద్ధి చెప్పి సొంత పార్టీ నాయకులను గెలిపించుకుంటేనే డివిజన్ అభివృద్ధి సాధ్యమైతుందని పలువురు పేర్కొంటున్నారు.

## వెల్దుర్తి బాలికల ఉన్నత పాఠశాలలో

# పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ.



వెల్దుర్తి//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం అయిన వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, విగ్రహాల దాత నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం చంద్రావతి, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు బాలకృష్ణ, నాగ సురేంద్ర యాదవ్, మైనార్టీ నాయకుడు అన్వర్ హుస్సేన్ తదితరులు పాల్గొని పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలు సమాజానికి ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. విద్యార్థులు పూలే, అంబేద్కర్ ఆలోచన విధానాలను ఆదర్శంగా తీసుకుని మహనీయుల అడుగుజాడల్లో నడవాలని సూచించారు. నేటి తరం యువత పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణ సీఐను సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ

## కేసు నమోదు చేయాలి: సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ.



వెల్దుర్తి//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాషను తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక వెల్దుర్తి సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి టి. కృష్ణ మాట్లాడుతూ అవినీతిని ప్రశ్నించినందుకు కమ్యూనిస్టు నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.డోన్ పట్టణంలో మట్కా, నాటు సారా, బెల్ట్ షాపులు, అక్రమ రేషన్ బియ్యం తరలింపు వంటి వ్యవహారాలు జరుగుతున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా, అవినీతిని బయటపెడుతున్న కమ్యూనిస్టు నాయకులపై చర్యలు తీసుకోవడం సరైంది కాదని విమర్శించారు. సీఐ ఇంతియాజ్ భాష రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదు చేయడానికి డోన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సిపిఐ మండల కార్యదర్శి నారాయణపై సీఐ దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ ఘటనపై నంద్యాల జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి సంబంధిత సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేసే వరకు కమ్యూనిస్టు పార్టీ తరఫున ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు డి.రాజు, పట్టణ సహాయ కార్యదర్శి చిన్న మాదులు, మండల నాయకులు శివ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాముడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకులపాడు గ్రామానికి

# చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి.



వెల్దుర్తి//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం అయిన వెల్దుర్తి మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామానికి చెందిన బోయ హరికృష్ణ (25) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.సమాచారం మేరకు, హరికృష్ణ తన స్నేహితుడితో కలిసి కోడుమూరు వెళ్లి తిరిగి బైక్‌పై వస్తుండగా, బుధవారం రాత్రి వెంకటగిరి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హరికృష్ణకు తీవ్రమైన గాయాలు కాగా, అతని స్నేహితుడికి కూడా గాయాలు అయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ హరికృష్ణ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిసింది.మృతునికి వెల్దుర్తి పట్టణానికి చెందిన యువతితో రెండు నెలల క్రితం వివాహం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇటీవల అతని కాలికి గాయం కావడంతో కోడుమూరు అవతల కట్టు కట్టించుకునేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.హరికృష్ణ వెల్దుర్తి పట్టణంలోని రామళ్లకోట రోడ్డులో ఉన్న ఒక ఎరువుల దుకాణంలో పనిచేస్తున్నాడు. మృతుని తండ్రి పేరు రామాంజనేయులు అని తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో 'విముక్తి భారత్'

## కార్యక్రమం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన.



వెల్దుర్తి//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం అయిన వెల్దుర్తి మండల కేంద్రంలోని సచివాలయం2 పరిధిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 'విముక్తి భారత్'( బివిఎంబి) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, 100 రోజుల్లో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శారద మరియు శ్రీ విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంఎస్కె సిరాజ్ సిద్ధిక్ మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజంలో ఎలా ఉండాలి, ఎలా ఎదగాలి, ఎలా ప్రవర్తించాలి వంటి అంశాలతో పాటు వారు ఎదుర్కొనే వివిధ సమస్యలపై బాలికలకు వివరించారు.సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తున్నదని, ముఖ్యంగా బాల్య వివాహాల నిషేధ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తమ ప్రాంతాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామంలోని అంగనవాడి కేంద్రాల నుండి 12 మంది వర్కర్లు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాదే మా ప్రథమ లక్ష్యం..

### గెలిచాక స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పిస్తాం...

### కుర్చీ గుర్తు అభ్యర్థి గుండు రాజు...



గోదావరిఖని//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : మహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజాభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, తాము గెలుపొందిన వెంటనే మహిళా సోదరీమణులకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కుర్చీ గుర్తు అభ్యర్థి గుండు రాజు ప్రకటించారు. మహిళలు ఇంటి వద్దనే పని చేసుకుంటూ ఆదాయం సంపాదించేలా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల శిక్షణ అందించి, స్వయం ఉపాధి దిశగా ముందుకు నడిపిస్తామని తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక అవసరమైన వారికి కుట్టుమిషన్లు అందించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే ఉపాధి నిమిత్తం పని చేయదలచుకున్న మహిళల కోసం పేపర్ ప్లేట్లు తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేసి, నిరంతర ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామీణ, పట్టణ మహిళలకు అనుకూలంగా అప్పడాలు, పాపడాలు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి, మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. మహిళా ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు రెడీమేడ్ దుస్తులు తయారు చేసే గార్మెంట్ యూనిట్ ఏర్పాటు చేయడంతో పాటు, స్కూల్ బ్యాగులు, హ్యాండ్ బ్యాగులు తయారీ ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ అన్ని కార్యక్రమాలు మహిళల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉంటాయని అన్నారు. మహిళల శ్రమకు తగిన గుర్తింపు, ఆదాయం లభించేలా పాలన సాగిస్తామని స్పష్టం చేసిన ఆయన, అభివృద్ధి కోసం తమకు మద్దతుగా కుర్చీ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. మహిళా సంక్షేమమే తమ పాలనకు పునాదిగా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



### ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న

# సింగరేణి శ్రమశక్తి అవార్డు గ్రహీత ఇనుముల సత్యం...



గోదావరిఖని//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 54వ డివిజన్‌లో ఎన్నికల సందడి వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో సింగరేణి శ్రమశక్తి అవార్డు గ్రహీతగా కార్మిక వర్గాల్లో, ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఇనుముల సత్యం కారు గుర్తుపై బరిలో నిలిచి ప్రజల మద్దతు కోరుతున్నారు. శ్రమజీవుల జీవితాన్ని దగ్గరగా చూసిన అనుభవంతో, ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకునే నాయకుడిగా ఆయన ముందుకు వస్తుండటంతో డివిజన్‌లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సింగరేణి సంస్థలో పనిచేస్తూ కష్టపడి ఎదిగిన ఇనుముల సత్యం తన అంకితభావం, నిబద్ధత, కార్మికుల సంక్షేమం పట్ల చూపిన చిత్తశుద్ధికి గుర్తింపుగా శ్రమశక్తి అవార్డును అందుకున్నారు. ఆ అవార్డు ఆయన వ్యక్తిగత గౌరవమే కాకుండా, శ్రమ విలువను ప్రతిబింబించే ప్రతీకగా ప్రజలు భావిస్తున్నారు. అదే నమ్మకంతో ప్రజాసేవ ధ్యేయంగా రాజకీయ రంగంలోకి అడుగుపెడుతూ, డివిజన్ అభివృద్ధే తన గెలుపు లక్ష్యమని స్పష్టంగా చెబుతున్నారు. 54వ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రహదారుల విస్తరణ, పారిశుధ్య వ్యవస్థ పటిష్ఠత, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను తన ప్రాధాన్యాలుగా ఇనుముల సత్యం ప్రజలకు వివరించారు. ముఖ్యంగా కార్మికులు, నిరుద్యోగ యువత, మహిళలు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తానని హామీ ఇస్తున్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటి తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్న ఇనుముల సత్యం, "ప్రజల నమ్మకమే నా బలం. మాటలకే పరిమితం కాకుండా పనిలో చూపిస్తానని చెబుతున్నారు. కార్మిక వర్గానికి అండగా నిలిచిన అనుభవం తనను మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి ప్రేరణ ఇస్తుందని అన్నారు. డివిజన్‌లోని పేద, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఇనుముల సత్యం వ్యక్తిత్వం, సేవా నేపథ్యం కారణంగా 54వ డివిజన్‌లో కారు గుర్తుపై సానుకూల స్పందన పెరుగుతోంది. వివిధ వర్గాల ప్రజలు ఆయనకు మద్దతుగా నిలుస్తూ, "ప్రజల పాలిట పెన్నిధిలా నిలిచే నాయకుడు కావాలి" అనే ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు. శ్రమ విలువ తెలిసిన వ్యక్తి పాలనలో ఉంటే అభివృద్ధి నిలకడగా ఉంటుందనే నమ్మకం ప్రజల్లో బలపడుతోంది. మొత్తంగా, సింగరేణి శ్రమశక్తి అవార్డు గ్రహీతగా తనకున్న సేవా గుర్తింపును ప్రజాసేవగా మలచాలనే సంకల్పంతో ఇనుముల సత్యం ముందుకు సాగుతున్నారు. 54వ డివిజన్‌లో ఆయన గెలుపే లక్ష్యంగా, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రయాణం ఎన్నికల ఫలితాల్లో ఎలా ప్రతిఫలించనుందో అన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.



### మహిళా సంఘాలకు సొంత భవనాలు...

# రూ.8.40 కోట్ల నిధుల మంజూరు...



జడ్చర్ల//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా సాధికారత దిశగా కీలక అడుగు పడింది. గ్రామీణ మహిళల అభివృద్ధిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు చెందిన గ్రామైక్య సంఘాల కోసం సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 8.40 కోట్ల నిధులను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడంలో గ్రామ మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అలాంటి సంఘాలకు సొంత భవనాలు ఏర్పడటం వల్ల వారి కార్యకలాపాలు మరింత విస్తృతంగా సాగేందుకు అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో మొత్తం 84 గ్రామైక్య సంఘాల భవనాల నిర్మాణానికి అనుమతులు లభించాయని ఎమ్మెల్యే విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పరిధిలో ఒక్కో భవనాన్ని రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఊర్కొండ మండలానికి 16, మిడ్జిల్ మండలానికి 5, రాజాపూర్ మండలానికి 8, బాలానగర్ మండలానికి 17, జడ్చర్ల మండలానికి 14, నవాబుపేట మండలానికి 24 గ్రామైక్య సంఘాల భవనాలు మంజూరయ్యాయని వివరించారు. ఊర్కొండ మండలంలోని బొమ్మరాసుపల్లి, గుడిగానిపల్లి, గండ్లగుంటపల్లి, ఇప్పలపాడు, జగబోయినపల్లి, జకినాలపల్లి, లోక్యాతాండా, మాచారంపల్లి, మాదారం, నర్సంపల్లి, రాచాలపల్లి, రన్‌రెడ్డిపల్లి, రేవల్లి, తిమ్మన్‌పల్లి, ఊర్కొండ, ఊర్కొండపేట గ్రామాలకు వీఓ భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే మిడ్జిల్ మండలంలోని మసిగుండ్లపల్లి, ఈదులబాయి తాండ, బోయిన్‌పల్లి, వేముల, మిడ్జిల్ గ్రామాలకు కూడా భవనాల నిర్మాణానికి అనుమతులు లభించాయని చెప్పారు. బాలానగర్ మండలంలోని హేమాజీపూర్, గాంధీపాలెం, గంగాధరపల్లి, మోతీఘనపూర్, నేరెళ్లపల్లి, కేతిరెడ్డిపల్లి, గాలిగూడ, చింతకుంట తాండ, పెద్దాయిపల్లి, మాచారం, మోదంపల్లి, వీరన్నపల్లి, సూరారం, గుండేడ్, గౌతాపూర్, ఉడిత్యాల, చిన్నరేవల్లి గ్రామాల్లో గ్రామైక్య సంఘాల భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. జడ్చర్ల మండలంలో ఆలూరు, అమ్మపల్లి కాలనీ, బండమీదిపల్లి, చిన్న ఆదిరాల, గొల్లపల్లి, గోప్లాపూర్, కిష్టంపల్లి, మాచారం, మల్లెబోయిన్‌పల్లి, నెక్కొండ, పెద్దపల్లి, లింగంపేట్, కిష్టారం, కొత్త తాండా గ్రామాలకు వీఓ భవనాల మంజూరు జరిగిందని తెలిపారు. నవాబుపేట మండలంలోని చౌడూరు, పల్లెగడ్డ, కొండాపూర్, యన్మన్‌గండ్ల, కామారం, దొడ్డిపల్లి, దర్పల్లి, గురుకుంట, దయాపంతులపల్లి, అమ్మాపూర్, దేపల్లి, కారూర్, రుద్రారం, కొల్లూర్, హాజీపూర్, కాకర్జాల, కేశవరావుపల్లి, హనుమన్నానిపల్లి, తిమ్మాయిపల్లి, కాకర్లపాడు, సిద్ధోటం, కిషన్‌గూడ, ఊరంచుతాండ గ్రామాలకు కూడా గ్రామైక్య సంఘాల భవనాలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు చురుకుగా పనిచేస్తున్న చోట భూమి అందుబాటులో ఉంటే వెంటనే భవనాల నిర్మాణం చేపడతామని, ఈ భవనాల ద్వారా మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి సంబంధిత కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో మంజూరైన 84 వీఓ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మహిళా అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఉద్యమ నేతలకు పట్టం కట్టబోతున్న ప్రజలు...

### 41వ డివిజన్‌లో నీరటి శ్రీనివాస్‌కు

### వెల్లువెత్తుతున్న ప్రజా ఆదరణ...



గోదావరిఖని//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన బీఆర్‌ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసం మరోసారి స్పష్టంగా కనిపిస్తోంది. 60 డివిజన్లకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో కారు గుర్తు పార్టీకి ప్రజలు తిరిగి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారనే మాటలు కేవలం ప్రచారం కాదు, నేలమీద కనిపిస్తున్న వాస్తవమని స్థానికులు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ నాయకత్వంలో సాగుతున్న విస్తృత ప్రచారం రామగుండం రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది. పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రూపొందించిన వ్యూహాత్మక ప్రచారం ప్రతి డివిజన్‌లోనూ ఉత్సాహాన్ని నింపుతోంది. ముఖ్యంగా 41వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నీరటి శ్రీనివాస్‌కు లభిస్తున్న స్పందన పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తోంది. డివిజన్‌లోని ప్రతి వీధి, ప్రతి కాలనీ, ప్రతి గడప వద్ద నీరటి శ్రీనివాస్‌కు ప్రజలు చూపుతున్న ఆదరణ ప్రత్యేకంగా కనిపిస్తోంది. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్న సమయంలో బ్రహ్మహారతులు, ఆశీర్వచనాలు, అభినందనలతో ప్రజలు తమ మద్దతును బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. "తెలంగాణ ఉద్యమంలో కష్టపడ్డవారికే మా ఓటు" అనే నినాదం 41వ డివిజన్‌లో ప్రతిధ్వనిస్తోంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో బీఆర్‌ఎస్ పార్టీ చేసిన త్యాగాలు, ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలే ఈ ఆదరణకు ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల విషయంలో గత పాలకుల కృషి తమకు గుర్తుందని, అందుకే మరోసారి అవకాశమివ్వాలనే నిర్ణయానికి వచ్చామని పలువురు ఓటర్లు స్పష్టం చేస్తున్నారు. నీరటి శ్రీనివాస్ ప్రచారంలో సాదాసీదా భాషలో ప్రజలతో మమేకమవుతూ, డివిజన్ అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథాన్ని వివరించడమే కాకుండా, గతంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తున్నారు. "ఇది మాటల ప్రచారం కాదు, చేసిన పనుల ప్రచారం" అనే విధంగా ఆయన సాగిస్తున్న ప్రచారం ప్రజలను ఆకట్టుకుంటోంది. సమస్యలపై అవగాహనతో పాటు పరిష్కారాలపై స్పష్టత ఉండటం ఆయనకు మరింత బలంగా మారింది. ప్రజల సమస్యలను వినడమే కాదు, వాటిని పరిష్కరించాలనే పట్టుదల నీరటి శ్రీనివాస్‌లో స్పష్టంగా కనిపిస్తోందని డివిజన్ వాసులు అభిప్రాయపడుతున్నారు. యువత, మహిళలు, వృద్ధులు అన్న వర్గాల నుంచీ ఆయనకు మద్దతు లభిస్తోంది. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొంటూ ఆశీర్వాదాలు ఇవ్వడం విశేషంగా మారింది. రామగుండం కార్పొరేషన్‌లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నప్పటికీ, 41వ డివిజన్‌లో మాత్రం బీఆర్‌ఎస్ విజయం దాదాపు ఖరారైందన్న చర్చ సాగుతోంది. ప్రజా ఆదరణే ఆయన గెలుపుకు నాంది అని రాజకీయ విశ్లేషకులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రచారం సాగుతున్న కొద్దీ నీరటి శ్రీనివాస్ ముందంజలో దూసుకుపోతున్నారని, ప్రత్యర్థులు వెనుకబడుతున్నారనే అభిప్రాయం బలపడుతోంది. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన బీఆర్‌ఎస్ పార్టీకి రామగుండం ప్రజలు మరోసారి అండగా నిలబడేందుకు సిద్ధమవుతున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 41వ డివిజన్‌లో నీరటి శ్రీనివాస్‌కు లభిస్తున్న అపూర్వ ఆదరణ ఆయన విజయానికి బలమైన పునాది వేస్తోంది.



# మహిళలు రాజకీయాల్లో రాణిస్తే పాలనలో పారదర్శకత పెరుగుతుంది....

### జనంతో మమేకమవుతున్న జనసేన...

### డివిజన్ ఆడబిడ్డగా అభివృద్ధికి కృషి చేస్తా...

### 39వ డివిజన్ లో జనసేనకు పూర్తిగా జానధరణ...

### 39వ డివిజన్ జనసేన పార్టీ అభ్యర్థి బొక్కేనపల్లి వాసవి మూర్తి..





గోదావరిఖని//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : రాజకీయాల్లో మహిళా భాగస్వామ్యం పెరుగుతున్న వేళ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో జనసేన పార్టీ అభ్యర్థి బొక్కేనపల్లి వాసవి మూర్తి చేపడుతున్న ప్రచారం ప్రజల మనసులను ఆకట్టుకుంటోంది. డివిజన్ ఆడబిడ్డగా అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె ఇచ్చిన హామీకి మహిళలు, యువత, పెద్దలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. గోదావరిఖని శివాజీ నగర్‌లో ఇంటింటి ప్రచారంలో ప్రజల స్పందన జనసేనకు పెరుగుతున్న ఆదరణను స్పష్టంగా చూపిస్తోంది. మహిళలు రాజకీయాల్లోకి రావడం వల్ల పాలనకు మానవీయ స్పర్శ పెరుగుతుందనే అభిప్రాయం బలపడుతోంది. కుటుంబాలు ఎదుర్కొనే రోజువారీ సమస్యలు, మహిళలుపిల్లల భద్రత, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలిసిన మహిళా నాయకత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థంగా పని చేస్తుందన్న విశ్వాసం ప్రజల్లో కనిపిస్తోంది. విద్య మహిళ సాధికారికకు పునాదని, చిన్న తరహా పరిశ్రమలు మహిళలను ఆర్థికంగా నిలబెట్టే మార్గమని వాసవి మూర్తి స్పష్టంగా పేర్కొంటున్నారు. ఉన్నత చదువులు చదివిన మహిళగా డివిజన్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆమె ప్రకటిస్తున్నారు. మహిళలు రాజకీయాల్లో రాణిస్తే పాలనలో పారదర్శకత పెరుగుతుందని, సామాజిక న్యాయం బలపడుతుందని ఆమె ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, డివిజన్ ప్రజల్లో ఉన్న మంచి పేరు ఆమెకు అనుకూలంగా మారుతోంది. జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా సేవాభావంతో ముందుకు సాగుతానన్న ఆమె మాటలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. దీంతో ప్రచారం మరింత వేగం పుంజుకుని, డివిజన్‌లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మహిళల హక్కులు రక్షితమవ్వాలంటే నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యం అవసరమనే భావన ఈ ప్రచారంలో ప్రధానంగా వినిపిస్తోంది. మన ఇంటి మనిషిగా, మన ఇంటి మహిళగా గెలిపించుకోవాలని ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతుండటం మహిళా రాజకీయానికి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం. జనంతో మమేకమవుతున్న ఈ ప్రచారం, మహిళా నాయకత్వానికి బలమైన బాటగా నిలుస్తోంది.

# కొమరవెల్లి మండలం తపస్‌పల్లి గ్రామంలో యథేచ్ఛగా గ్రానైట్ దందా...



కొమరవెల్లి//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలోని తపస్‌పల్లి గ్రామంలో అనుమతులు లేకుండా గ్రానైట్ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పట్టభూములు, సీలింగ్ భూములు అన్న తేడా లేకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండానే గ్రానైట్‌ను కొట్టేసి సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. గత కొద్ది రోజుల క్రితం ఈ అక్రమ కార్యకలాపాలపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కలెక్టర్ కార్యాలయం ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ అధికారులు, ఎమ్మార్వో, పోలీస్ శాఖ సిబ్బంది తపస్‌పల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా గ్రానైట్ తవ్వకాలు చేపట్టరాదని, ప్రభుత్వ అనుమతి తీసుకున్న తరువాతే ఏ పనైనా చేయాలని హెచ్చరిస్తూ సంబంధిత వారిపై చర్యలు కూడా తీసుకున్నారు. అయితే అధికారులు హెచ్చరించిన కొద్ది రోజులకే మళ్లీ అదే తరహాలో గ్రానైట్ దందా కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పగటిపూట నెమ్మదిగా, రాత్రివేళల్లో మార్గాంతర రవాణా. ద్వారా గ్రానైట్ తరలింపు జరుగుతోందని, ఇది పూర్తిగా మార్గార్హంగా కొనసాగుతున్న దందా అని పేర్కొంటున్నారు. అధికారుల తనిఖీలు తాత్కాలికంగానే పరిమితమవుతున్నాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై మైనింగ్ శాఖ అధికారులు అప్పట్లో మాట్లాడుతూ, అనుమతులు లేకుండా గ్రానైట్ తవ్వడం చట్టవిరుద్ధమని, పట్టభూమి అయినా సీలింగ్ భూమి అయినా ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినప్పటికీ, హెచ్చరికలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న అభిప్రాయం గ్రామంలో నెలకొంది. గ్రానైట్ తవ్వకాల వల్ల వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై భారీ వాహనాల రాకపోకలతో ప్రజలకు ప్రమాదాలు పెరుగుతున్నాయని కూడా వారు చెబుతున్నారు. ఈ అక్రమ దందా కొమరవెల్లి ఎమ్మార్వో కార్యాలయానికి చెందిన కొందరు అధికారుల అండదండలతోనే సాగుతోందని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. సంబంధిత శాఖలు కఠినంగా స్పందించకపోతే రాబోయే తరాలకు పర్యావరణ విపత్తులు తప్పవని హెచ్చరిస్తున్నారు. తపస్‌పల్లి గ్రామ ప్రజలు ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, మైనింగ్ శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖలతో సమన్వయం చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు, రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. పర్యావరణాన్ని కాపాడి గ్రామ భవిష్యత్తును రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# ఎఫ్‌సీఐ గేట్ వీర్లపల్లిలో గులాబీ జెండాల హవా

### ఉత్సాహంగా సాగుతున్న శ్రీలత రాజబాబు ఎన్నికల ప్రచారం...

### రామగుండం 21వ డివిజన్‌లో బీఆర్‌ఎస్‌కు అనుకూల వాతావరణం...

### డివిజన్ అభివృద్ధికి హామీడ ప్రజల విశ్వాసం గెలుచుకున్న శ్రీలత రాజబాబు...





గోదావరిఖని//ఫిబ్రవరి 05 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ లక్ష్మీపురం, ఎఫ్‌సీఐ గేట్, వీర్లపల్లి ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి తాటికంటి శ్రీలత రాజబాబు ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. డివిజన్‌లోని ప్రతి వీధి, ప్రతి కాలనీ, ప్రతి గడపను చేరుకుంటూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్న ఆమెకు విశేష స్పందన లభిస్తోంది. పార్టీ గులాబీ జెండాలతో, కార్యకర్తల నినాదాలతో లక్ష్మీపురం ప్రాంతం మొత్తం బీఆర్‌ఎస్ రంగుల్లో ముస్తాబైంది. ఎఫ్‌సీఐ గేట్ పరిసర కాలనీల్లో జరిగిన ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తాటికంటి శ్రీలత రాజబాబు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల సమస్యలను తన సమస్యలుగా తీసుకుని పనిచేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా మెరుగుదల, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. లక్ష్మీపురం, వీర్లపల్లి ప్రాంతాల్లో గత కొంతకాలంగా ఉన్న సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. కాలనీల్లో సరైన రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో నీరు నిలిచి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని స్థానికులు విన్నవించారు. వెంటనే స్పందించిన శ్రీలత రాజబాబు, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గుర్తు చేస్తూ, మున్సిపల్ స్థాయిలో కూడా అదే తరహా పాలన అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి సందర్శన చేస్తూ మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆమె, మహిళా సంక్షేమానికి బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేసిందని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతం, భద్రతకు సంబంధించిన అంశాలపై తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. యువతకు క్రీడా మైదానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న తన ఆలోచనలను వివరించారు. డివిజన్ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని తాటికంటి శ్రీలత రాజబాబు తెలిపారు. ప్రజల నమ్మకమే తనకు బలం అని, గెలుపు సాధించిన తరువాత మాట నిలబెట్టుకుంటానని చెప్పారు. గతంలో బీఆర్‌ఎస్ పాలనలో రామగుండం ప్రాంతానికి వచ్చిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, అదే అభివృద్ధిని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. గులాబీ జెండా చేతబట్టి నినాదాలు చేస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొనడం కనిపించింది. లక్ష్మీపురం, వీర్లపల్లి ప్రజలు ఈసారి బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నామని పలువురు స్థానికులు పేర్కొన్నారు. మొత్తంగా 21వ డివిజన్‌లో తాటికంటి శ్రీలత రాజబాబు ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగుతూ, బీఆర్‌ఎస్ పార్టీకి అనుకూల వాతావరణాన్ని మరింత బలపరుస్తోంది. ప్రజల విశ్వాసం, కార్యకర్తల శ్రమ, పార్టీ నాయకత్వం ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో గెలుపు ఖాయమనే నమ్మకం ఆమె శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది.

### బెదిరింపుల రాజకీయాలకు

## ఓటుతో బుద్ధిచెప్పాలి దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లిటౌన్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** బెదిరింపులకు భయపడకుండా చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని, భయపెట్టి ఓట్లు సాధించాలనుకోవడం సరైంది కాదని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం 11వ వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థి పూదరి లతచంద్రశేఖర్ గెలుపు కోసం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతరెడ్డితో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతరెడ్డి మాట్లాడుతూ, పెద్దపల్లిలో ప్రజాస్వామ్యం దెబ్బతింటోందని, బలవంతపు రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నేర చరిత్ర లేని, చదువుకున్న పూదరి లతచంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బొమ్మల కొలువు విజయవంతం...

### నిర్వాహకులకు ఘన అభినందనలు....



గోదావరిఖని//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** గత నెలలో ఆర్జీ1 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బొమ్మల కొలువు కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా గురువారం గోదావరిఖని ఇల్లంద్ క్లబ్‌లో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ హాజ్రై, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, సహకరించిన అధికారులను అభినందించారు.ఈ వేడుకలో సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజోయ్ మజుందర్, రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత్ కుమార్ మాట్లాడుతూ, బొమ్మల కొలువులో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయని తెలిపారు. పురాతన చేతి పనిముట్లు, చేదా బావి రూపకల్పన, వరి పొలాల్లో నాట్లు వేస్తున్న దృశ్యాలు, సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పండ్లు పోసే కార్యక్రమం వంటి అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. అలాగే లేడీస్ క్లబ్ సభ్యులు ప్రదర్శించిన దశావతారాల ప్రదర్శన, వివిధ నృత్య కార్యక్రమాలు, సమ్మక్కసారలమ్మ గద్దెల రూపకల్పనలు, ప్రాచీన వస్తువుల ప్రదర్శన పల్లెటూరి వాతావరణాన్ని సజీవంగా ఆవిష్కరించాయని కొనియాడారు. గత చరిత్రను, సంప్రదాయాలను నేటి తరానికి పరిచయం చేసేలా బొమ్మల కొలువును నిర్వహించిన తీరు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన లేడీస్ క్లబ్ సభ్యులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సివిల్ డిపార్ట్‌మెంట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, వర్క్‌షాప్ సిబ్బంది, పెయింటర్లు, డాన్స్ కొరియోగ్రాఫర్, డాన్స్ మాస్టర్, కమ్యూనికేషన్ సెల్ సభ్యులకు బహుమతులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. సమిష్టి కృషితో ఈ కార్యక్రమం విజయవంతమైందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

### శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో

## శివదీక్షా స్వాములకు అన్నప్రసాద పంపిణీ...



నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నాడు శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ చేశారు.శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని శివ దీక్ష స్వాములకు ,ఈ ప్రాంతం నుండి శ్రీశైలం వెళ్తున్న శివ భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈరోజు 300 మందికి అన్న ప్రసాద పంపిణీ చేశామని, శివరాత్రి వరకు ప్రతిరోజు స్వాములు మడితో కూడిన అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి దొడ్ల ఇందుమతి,ఎద్దుల మాధవి రెడ్డి,కాటన్ మిల్ అశోక్,అల్లంపల్లి శివశంకర్,జె.నవీన్ కుమార్,భార్గవి,భూపాల్ రెడ్డి శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి..

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లి, **ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమర్థవంతంగా పనిచేసేలా అంగన్వాడీ సూపర్వైజర్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. జిల్లాలోని 90 అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తుల కోసం ఒక్కో కేంద్రానికి రూ.2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మౌలిక వసతులు మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లల బరువు, ఎత్తు తదితర అంశాలను ప్రతి నెలా క్రమం తప్పకుండా నమోదు చేసి వారి ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఒక పూట భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పాలు, కోడిగుడ్లు, పప్పుదినుసులు తదితర ఆహార పదార్థాలను శాస్త్రీయంగా నిల్వ చేయాలని, వాటి నాణ్యతను తరచుగా పరిశీలించాలని తెలిపారు. పాడైన లేదా నాణ్యతలేని ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు, గర్భిణీ మహిళలకు అందించకూడదని కఠినంగా హెచ్చరించారు.అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్ల పనితీరును మెరుగు పరిచేలా సీడీపీవోలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం అంగన్వాడీ కేంద్రాల పనితీరును స్వయంగా సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సీడీపీవోలు అలేఖ్య, పుష్పతో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్లు...

పెద్దపల్లిటౌన్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :**పెద్దపల్లి మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పోలింగ్ కేంద్రాలపై రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు గురువారం సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.పట్టణంలోని తేనుగువాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పద్మజ రాణి, ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ సుజాత కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో కల్పిస్తున్న కనీస సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు అనుకూలంగా చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సజావుగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని అబ్జర్వర్లు అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి పూర్తిగా అమలయ్యేలా చూడాలని, ఎక్కడా ఉల్లంఘనలు జరగకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.భద్రతా బలగాల సమన్వయంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ తనిఖీ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అబ్జర్వర్లకు పోలింగ్ ఏర్పాట్లపై వివరాలు అందించారు. పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు.వారి వెంట టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, వివిధ వార్డుల అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల రోజున సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి తమ బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు.పెద్దపల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## గోదావరి పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతరలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి..

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..



గోదావరిఖని//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లాలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతరలకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పించాలన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలోని గోలివాడ, రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లోని సమ్మక్క సారలమ్మ ఆలయాలు, పుష్కర ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రోజుకు సుమారు 30 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందుకు అనుగుణంగా తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు పూర్తి చేయాలన్నారు.గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతంలో ఇప్పటికే 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. అక్కడ స్నాన ఘాట్లు, ఘాట్ నిర్మాణాలు, స్థల ఏర్పాటు వంటి పనులు ఇంకా మిగిలి ఉన్నాయని, రోజుకు లక్ష మంది భక్తులు వచ్చినా తట్టుకునేలా సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.అలాగే సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, బ్యారేజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ పనులు చేపట్టి భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పుష్కరాల సమయంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ, ఆర్డీఓలు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇవైటీం అధికారులు తః రీ ఖాన్, జైదీప్ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన పుష్కరాలు, జాతర నిర్వహణే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార హోరు...




గోదావరిఖని//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరుగుతున్న ఎన్నికలు పట్టణ రాజకీయాలను హోరెత్తిస్తున్నాయి. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రామగుండం అంతటా రాజకీయ వాతావరణం తీవ్ర స్థాయికి చేరింది. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష బీఆర్‌ఎస్ సహా ఇతర పార్టీలు తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేశాయి. కార్నర్ మీటింగ్స్, ఇంటింటి ప్రచారం, రోడ్ షోలు, మైక్ ప్రచారాలతో గల్లీ గల్లీ రాజకీయ నినాదాలతో మార్మోగుతోంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 డివిజన్లకు గాను 315 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాన పార్టీలు తమ శక్తియుక్తులను ప్రయోగిస్తున్నాయి. పలువురు డివిజన్లలో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని,రామగుండాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రామగుండం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.అదే సమయంలో బీఆర్‌ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, రాష్ట్ర నాయకుడు కౌశికారి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రచారాన్ని ఉధృతం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో ప్రజలను మోసం చేసిందని వారు ఆరోపించారు. రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అరాచక పాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రామగుండంలో గుండారాజ్యం నడుస్తోందని విమర్శించారు. పోలీసుల అండదండలతో ఎన్నికల ప్రక్రియను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి నాయకులకు ఓటు వేస్తే రామగుండంలో గుండాయిజం మరింత పెరుగుతుందని ప్రచార సభల్లో హెచ్చరిస్తున్నారు. ఇక ప్రధాన పార్టీల్లో టికెట్లు దక్కని అసంతృప్త నేతలు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగి ప్రచారాన్ని మరింత రసవత్తరంగా మారుస్తున్నారు. గల్లీ గల్లీ మైకుల మోతతో స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. దీంతో పట్టణం మొత్తం రాజకీయ సందడితో నిండిపోయింది.ఎవరి గెలుపు ఎటు మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠ రామగుండం అంతటా నెలకొంది. ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ, స్వతంత్రుల ప్రభావం, ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తితో కలిసి ఈ ఎన్నికలను అత్యంత కీలకంగా మార్చాయి. ఫలితాలు ఎవరి వైపు మొగ్గుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

### రెండో వార్డులో సిపిఎం ప్రచారం ఉధృతం..

## ఎర్రజెండాకు పట్టం కట్టాలని పిలుపు...




నాగర్‌కర్నూల్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో రెండో వార్డ్ నుంచి సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్. శ్రీనివాసులు ప్రజా సమస్యల పరిష్కారానికి కౌన్సిల్‌లో అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను కోరారు. ఎర్రజెండాకు పట్టం కట్టి, కార్మికకర్షకుల పక్షాన నిలిచే శక్తిని గెలిపించాలని ఆయన ప్రచారంలో పిలుపునిచ్చారు. కార్మిక కర్షక పోరాటాల రథసారథిగా, అలుపెరుగని పోరాట నాయకుడిగా గుర్తింపు పొందిన ఆర్. శ్రీనివాసులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించినట్టు తెలిపారు. మున్సిపాలిటీ కార్మికులు,చాటకూలీలు, హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గతంలో అనేక పోరాటాలు నిర్వహించామని, పేద ప్రజల ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించిన చరిత్ర సిపిఎంకే ఉందని ఆయన అన్నారు.11వ తేదీన జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన ఆర్. శ్రీనివాసులు, ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తే రెండో వార్డు అభివృద్ధికి రాజీ లేని పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పేద ప్రజలకు పెన్షన్లు, రేషన్ కార్డులు, తాగునీటి సదుపాయం, విద్యుత్తు లైట్లు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ వేదికగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఊరి చివర వరకు డ్రైనేజీ నిర్మాణం చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు గీత, మాజీ ఎంపీటీసీ యాదయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదీల రామయ్య, తారాసింగ్, జిల్లా నాయకులు మధు, కాశన్న, నరసింహ, కురుమయ్య, శ్రీనివాసులు, చారి, సురేందర్, శివ తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎర్రజెండాకు మద్దతు తెలపడం విశేషంగా మారింది.

## నవోదయ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి...

### జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖరరావు....




నాగర్ కర్నూల్ టౌన్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ, 11వ తరగతులలో ప్రవేశానికి ఈ నెల 7వ తేదీ శనివారం నిర్వహించనున్న నవోదయ ప్రవేశ పరీక్షను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖరరావు అధికారులను ఆదేశించారు.గురువారం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ పరీక్ష కేంద్రాల సెంటర్ సూపరింటెండెంట్లు, కేంద్ర స్థాయి పరిశీలకుల కోసం నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పి. భాస్కర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న నవోదయ ప్రవేశ పరీక్షను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణలో నిబంధనల పాటింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి అభ్యర్థికి అనుకూల వాతావరణం కల్పిస్తూ పరీక్ష జరగాలని, చిన్న పొరపాటు కూడా చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి మొత్తం 4592 మంది అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాలలో మొత్తం 19 పరీక్ష కేంద్రాలలో ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, సెంటర్ సూపరింటెండెంట్లు (సి.ఎస్), కేంద్ర స్థాయి పరిశీలకులు (సి.ఎల్.ఓ) పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని కోరారు. పరీక్ష నిర్వహణ విధానంపై సిబ్బందికి సవివరంగా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ప్రవేశ పరీక్ష పరిశీలకులు వి. భాస్కరాచారి మాట్లాడుతూ అత్యంత పోటీతో కూడిన ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఏ చిన్న తప్పిదం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ జీ. జానకి రాములు మాట్లాడుతూ వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ ప్రాధాన్యతను వివరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో నవోదయ విద్యాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పరీక్ష రోజు ఉమ్మడి జిల్లాలో నియమితులైన వివిధ రూట్ అధికారులను ఈ సందర్భంగా పరిచయం చేశారు.ప్రవేశ పరీక్ష ఇన్‌చార్జీ శ్రీ మాణిక్ ప్రభు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి సంబంధించిన అలవెన్సులు, విధి నిర్వహణలో పాటించాల్సిన అంశాలను వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో 19 పరీక్ష కేంద్రాలకు చెందిన సెంటర్ సూపరింటెండెంట్లు, కేంద్ర స్థాయి పరిశీలకులు, నవోదయ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ప్రవేశ పరీక్ష తేదీ 06-02-2026గా నిర్ణయించబడింది. మొత్తం 19 కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో 9వ తరగతికి 6 కేంద్రాలు, 11వ తరగతికి 13 కేంద్రాలు ఏర్పాటు చేశారు. కల్వకుర్తిలో 3, కొల్లాపూర్‌లో 3, అచ్చంపేటలో 3, నాగర్ కర్నూల్‌లో 13 కేంద్రాలు ఉన్నాయి.ఈ పరీక్షకు 9వ తరగతికి 1520 మంది, 11వ తరగతికి 3072 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. హాల్ టికెట్ లేని అభ్యర్థులు నవోదయ విద్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్లను నవోదయ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ ఆధారంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్ తెలియక పోయినా లేదా హాల్ టికెట్‌లో పొరపాట్లు ఉన్నా, బోనఫైడ్ సర్టిఫికేట్‌తో నవోదయ విద్యాలయానికి వచ్చి డూప్లికేట్ హాల్ టికెట్ పొందవచ్చని ప్రిన్సిపల్ భాస్కర్ కుమార్ అభ్యర్థులను కోరారు.

### డీఈఓ ఏ. రమేష్ కుమార్...

## సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం...



నాగర్ కర్నూల్//**ఫిబ్రవరి 05 ఆకాంక్ష :** సమాచార హక్కు చట్టం2005 ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోగా అందించడం ప్రతి అధికారి బాధ్యత అని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఆయన పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని డీఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారులు, కార్యాలయ సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని డీఈఓ వివరించారు. ఈ సందర్భంగా డీఈఓ ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ విభాగాల్లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు చేరువ చేయడం సాధ్యమవుతుందని అన్నారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని చట్టం నిర్దేశించిన గడువులోగా తప్పనిసరిగా అందించేలా అన్ని స్థాయిల్లో అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల స్థాయిలో మండల విద్యాధికారులు, పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు సమాచార హక్కు చట్టాన్ని బాధ్యతగా అమలు చేయాలని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారికి విధిగా భావించాలని ఆయన సూచించారు. అలాగే స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని సులభంగా ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులకు ఆదేశించారు.అంతకు ముందు సమావేశంలో పలువురు మండల విద్యాధికారులు సమాచార హక్కు చట్టంలోని వివిధ అంశాలపై ప్రసంగిస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. చట్టం అమలులో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటయ్య, నూరుద్దీన్, షర్ఫుద్దీన్, శోభారాణి, మధుసూదన్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాతతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com